

ఉమ్మడిగా.. దూకుడు

- రెండో జాబితాలో నలుగురు పేర్లు
- సంబరాల్లో మునిగిన తెలుగు తమ్ముళ్లు
- పల్నాడులో నరసరావుపేట, బాపట్లలో చీరాల పెండింగ్
- అధికారికంగా అభ్యర్థులను ప్రకటించని వైసీపీ అధిష్ఠానం
- టీడీపీ తొలిజాబితాలో ప్రకటించిన అభ్యర్థులు ఇప్పటికే ప్రచారం

గుంటూరు, నరసరావుపేట, బాపట్ల, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): ఇప్పటికే రాజకీయ వేడి రగులుతుండగా ఉమ్మడి అభ్యర్థుల ప్రకటనతో టీడీపీ దూకుడు పెంచుతోంది. ఇప్పటికే స్పష్టత వచ్చిన స్థానాల్లో టీడీపీ, జనసేన అభ్యర్థులు ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఇక వైసీపీలో అధికారికంగా అభ్యర్థులు పేర్లు ప్రకటించలేదు. పైగా అసమ్మతితో పలు నియోజకవర్గాలు శ్రేణులు రగలిపోతున్నాయి. సమరోత్సాహంతో టీడీపీ శ్రేణులు దూసుకెళ్తోండగా, అభ్యర్థులపై అయోమయం, అసమ్మతితో ఫ్యాన్ పార్టీలో నిస్తేజం నెలకొంది. టీడీపీ, జనసేన అభ్యర్థులు ఖరారు కావడంతో ఆయా నియోజకవర్గాలో తెలుగు తమ్ముళ్లు, జనసైనికుల్లో సంబరాల్లో మునిగి తేలుతున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాతో పాటు బాపట్ల లోక్‌సభ పరిధిలోకి వచ్చే మూడు అసెంబ్లీ నియోజకవర్గాలు కలిపి 20 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. అయితే ఇప్పటి వరకు టీడీపీ, జనసేన పార్టీల రెండు జాబితాలను విడుదల చేయగా అందులో 18 మంది అభ్యర్థులను ఖరారు చేశారు. గురువారం చంద్రబాబు ప్రకటించిన రెండో జాబితాలో పల్నాడు జిల్లాకు సంబంధించి పెదకూరపాడు, గురజాల, గుంటూరు జిల్లాకు చెందిన గుంటూరు తూర్పు, పశ్చిమ స్థానాలు ఉన్నాయి. ఆది నుంచి ఉత్కంఠ రేపుతున్న గుంటూరు నగర పరిధిలోని రెండు నియోజకవర్గాల నుంచి పోటీ చేసే టీడీపీ-జనసేన- బీజేపీ కూటమి అభ్యర్థులు ఎట్టకేలకు ఖరారయ్యారు. దీంతో గుంటూరు లోక్‌సభ పరిధిలోని అన్ని స్థానాలకు అభ్యర్థుల ఎంపిక పూర్తి అయినట్లైంది. తాజాగా విడుదల చేసిన రెండో జాబితాలో గుంటూరు తూర్పు అభ్యర్థిగా ఎండీ నసీర్ అహ్మద్ పేరు ఖరారు చేశారు. ఇక పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థి ఎంపిక విషయంలో కొద్ది రోజులుగా సర్వత్రా ఉత్కంఠ నెలకొన్నది. వాస్తవానికి ఈ సీటు ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్న కోవెలమూడి నానీకి ఇవ్వాల్సి ఉంది. అయితే ఊహించని విధంగా మంత్రి విడదల రజిని వైసీపీ అభ్యర్థిగా గుంటూరు పశ్చిమకు వలస రావడంతో నానీ అదృష్టం తారుమారైంది. రజినీది బీసీ సామాజికవర్గం కావడంతో అదే సామాజికవర్గం మహిళను బరిలోకి దించాలని టీడీపీ అధిష్ఠానం భావించింది. దీంతో బీసీ సామాజికవర్గానికి చెందిన పిడుగురాళ్ల మాధవి(రజక)ని అదృష్టం వరించింది. ఆమె భర్త, రియల్ ఎస్టేట్ వ్యాపారి గళ్లా రామచంద్రరావు(కమ్మ) కున్న ఆర్థిక అంగ బలాలు ఆమెకు కలిసొచ్చాయి. శ్రీ భ్రమర టౌన్ షిప్స్, వికాస్ హస్పటల్స్ ఎండీగా కొనసాగుతున్న రామచంద్రరావుకు గుంటూరులో ఉన్న పరిచయాలు కూడా మాధవి అభ్యర్థిత్వం వైపు టీడీపీ అధిష్ఠానం మొగ్గుచూపేలా చేశాయి. గురజాల నియోజకవర్గాలకు పార్టీ సీనియర్ నేత యరపతినేని శ్రీనివాసరావు, పెదకూరపాడుకు బాష్యం ప్రవీణ్ పేర్లను ప్రకటించింది.

దూసుకెళ్తోన్న అభ్యర్థులు

గుంటూరు, నరసరావుపేట, బాపట్ల లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోకి వచ్చే 20 అసెంబ్లీ స్థానాలకు సంబంధించి తొలివిడతలో 14 మంది అభ్యర్థులను ఖరారు చేశారు. వారి పేర్లను చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌లు గతంలోనే ప్రకటించారు. దీంతో ఆయా అభ్యర్థులు ప్రచారంలో దూసుకెళ్తోన్నారు. మంగళగిరి నుంచి నారా లోకేశ్ పేరు తొలి జాబితాలోనే ప్రకటించగా ఆయన ఇప్పటికే విజయపథం వైపు దూసుకుపోతున్నారు. పొన్నూరు నుంచి మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ వరుసగా ఏడో పర్యాయం ఎన్నికల బరిలోకి దిగి ఎన్నికల శంఖారావం పూరించారు. ఇప్పటి వరకు ఐదు విజయాలను చవిచూసిన నరేంద్ర ఆరో పర్యాయం కూడా గెలిచి చట్టసభలోకి అడుగుపెట్టాలనే సంకల్పంతో ఎన్నికల యుద్ధానికి సన్నద్ధమయ్యారు. ఎస్సీ నియోజకవర్గాలైన తాడికొండ, ప్రత్తిపాడు నుంచి టీ శ్రావణ్‌కుమార్, బీ రామాంజనేయులు బరిలోకి దిగి ప్రచార పర్వంలో మునిగిపోయారు. తొలి జాబితాలోనే బాపట్ల లోక్‌సభ పరిధిలోకి వచ్చే ఐదు అసెంబ్లీ స్థానాలకు సంబంధించి పోటీలో ఉండే అభ్యర్థులను టీడీపీ ప్రకటించగా ఆయా అభ్యర్థులు ప్రచార పర్వంలో ఉన్నారు. పర్చూరు నుంచి ఏలూరి సాంబశివరావు హ్యాట్రిక్ విజయంపై కన్నేశారు. రేపల్లె నుంచి అనగాని సత్యప్రసాద్, అద్దంకిలో గొట్టిపాటి రవికుమార్, వేమూరు నుంచి నక్కా ఆనంద్‌బాబు, బాపట్ల నుంచి తొలిసారి వేగేశన నరేంద్రవర్మ ఇంటింటి ప్రచారంలో అభ్యర్థులు దూసుకుపోతున్నారు. పల్నాడు జిల్లాకు సంబంధించి సీనియర్ నేతలకు టీడీపీ అధిష్ఠానం అభ్యర్థుల ఎంపికలో ప్రాధాన్యం ఇచ్చింది. వినుకొండకు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, చిలకలూరిపేట ప్రత్తిపాటి పుల్లారావు, సత్తెనపల్లి కన్నా లక్ష్మీనారాయణ, మాచర్ల జూలకంటి బ్రహ్మారెడ్డిల పేర్లు తొలిజాబితాలోనే అధిష్ఠానం ఖరారు చేసిన విషయం తెలిసిందే. వారు ప్రచారంలో నేరుగా ఓటర్లను కలుస్తున్నారు.


యరపతినేని శ్రీనివాసరావు, గురజాల


జీవీ ఆంజనేయులు, వినుకొండ


ప్రత్తిపాటి పుల్లారావు, చిలకలూరిపేట


కన్నా లక్ష్మీనారాయణ, సత్తెనపల్లి


జూలకంటి బ్రహ్మారెడ్డి, మాచర్ల


భాష్యం ప్రవీణ్, పెదకూరపాడు


నారా లోకేశ్, మంగళగిరి


నసీర్ అహ్మద్, గుంటూరు-1


పి.మాధవి, గుంటూరు-2


టి.శ్రావణ్‌కుమార్, తాడికొండ


డి.నరేంద్రకుమార్, పొన్నూరు


ఎన్.మనోహర్, తెనాలి


రామాంజనేయులు, ప్రత్తిపాడు


అనగాని సత్యప్రసాద్(రేపల్లె), వేగేశన నరేంద్రవర్మ(బాపట్ల), ఏలూరి సాంబశివరావు (పర్చూరు), గొట్టిపాటి రవికుమార్ (అద్దంకి), నక్కా ఆనందబాబు (వేమూరు)

తొలిసారి.. భాష్యం ప్రవీణ్

పెదకూరపాడు టీడీపీ అభ్యర్థిగా తుళ్లూరు మండలం పెద పరిమి గ్రామానికి చెందిన భాష్యం ప్రవీణ్ బరిలోకి దిగనున్నారు. వ్యవసాయ కుటుంబం నేపథ్యం కలిగిన లావణ్య, వెంకటరావుల ప్రథమ సంతానం ప్రవీణ్. టీడీపీలో క్రియాశీలకంగా ఉండే ప్రవీణ్‌కు తొలిసారిగా సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాన్ని చంద్రబాబు కల్పించారు. తన పేరును అధిష్ఠానం ప్రకటించగానే ప్రవీణ్ మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్‌ను కలసి సహాయ సహకారాలను కోరారు. ఈ సందర్భంగా కొమ్మాలపాటి ప్రవీణ్‌కు మద్దతు తెలియజేసి ఆయన్ను సత్కరించి అభినందనలు తెలిపారు. కొంతకాలంగా టిక్కెట్ వస్తుందని భావించిన భాష్యం ప్రవీణ్ నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొని క్యాడర్‌ను పరిచయం చేసుకున్నారు. తొలుత ప్రవీణ్ చిలకలూరిపేట నుంచి పోటీ చేస్తారని ప్రచారం జరిగినప్పటికీ పెదకూరపాడుకు అయనను అధిష్ఠానం పంపింది.

ఏడో సారి యరపతినేని

గురజాల నుంచి యరపతినేని శ్రీనివాసరావు ఏడో సారి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్నికల బరిలో దిగనున్నారు. యరపతినేని 1994లో తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1999, 2004 ఎన్నికల్లో ఓటమి పాలవగా 2009, 2014 ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2019 ఎన్నికల్లో ఓటమిని చవిచూశారు. దాచేపల్లిలో ఇటీవల అధినేత చంద్రబాబు సభను విజయవంతం చేసి సత్తా చాటారు. దీంతో పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తూ ఆయన విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేస్తున్నారు.

రెండో సారి నసీర్

మొహమ్మద్ నసీర్ గుంటూరు తూర్పు నుంచి రెండో సారి టీడీపీ అభ్యర్థిగా బరిలోకి దిగనున్నారు. 2019లో పోటీ చేసిన ఆయన స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. అయినా పార్టీ పటిష్టతే ధ్యేయంగా నియోజకవర్గంలో పనిచేశారు. పార్టీ కార్యకలాపాలతోపాటు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేశారు. నియోజకవర్గ పరిధిలో అనేక రక్తదాన శిబిరాలు, మెడికల్ క్యాంపులు నిర్వహించి వైద్య సహాయం అందజేశారు. ఇక్కడి నుంచి తొలుత కొత్త అభ్యర్థిని దించాలని భావించినప్పటికీ నసీర్ కంటే మెరుగైన అభ్యర్థి దొరకలేదు. దీంతో ఆయన అభ్యర్థిత్వానికే పార్టీ అధినేత చంద్రబాబు ఆమోదం తెలిపారు. గత ఎన్నికల్లో ఓటమి చెందినప్పటికీ ఈ ఐదేళ్ళపాటు కష్టకాలంలో పార్టీకి అండగా నిలవటం నసీర్‌కు ప్లస్ పాయింట్ అయింది.

సేవారంగం నుంచి రాజకీయాల్లోకి మాధవి

పొన్నూరు నియోజకవర్గంలోని ములుకుదురుకు చెందిన పిడుగురాళ్ల మాధవి బీసీ సామాజికవర్గానికి చెందిన విద్యావంతుల కుటుంబం నుంచి వచ్చారు. ఎంసీఏ పూర్తి చేసి సివిల్ సర్వీసెస్‌కు సిద్ధమయ్యారు. అనంతరం కొంతకాలం బోధనా వృత్తిలో కొనసాగారు. ఆమె తండ్రి కేంద్ర ప్రభుత్వ సర్వీసులో పనిచేశారు. ఆయన స్ఫూర్తితో మాధవికి ప్రజాసేవపై ఆసక్తిగా వుండేది. శ్రీభ్రమరలో చారిటీ ట్రస్టును స్థాపించి పలు సేవా కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు.

సమ్మతి.. అసమ్మతి

పల్నాడు జిల్లాలో అభ్యర్థుల ప్రకటనతో టీడీపీ శ్రేణుల్లో సమరోత్సాహం నెలకొంది. టీడీపీ అభ్యర్థులు ప్రచారంలో దూసుకెళ్తున్నారు. అయితే అందుకు విరుద్ధంగా వైసీపీలో సమన్వయకర్తల పేరిట జరుగుతున్న తంతుతో అసమ్మతి రేగుతోంది. వైసీపీ అధినేత జగన్ వద్ద పంచాయతీ జరిగినా అసమ్మతి వర్గాలు శాంతించడంలేదు. పల్నాడు జిల్లాలో ఆరుగురు అభ్యర్థులను ప్రకటించగా, వైసీపీ అధికారికంగా ఒక్క అభ్యర్థిని కూడా ప్రకటించలేదు. చిలకలూరిపేట నియోజకవర్గంలో వైసీపీ ఇప్పటికే ఇద్దరు సమన్వయకర్తలను మార్చింది. ఇక్కడ వైసీపీలో వర్గపోరు తారాస్థాయికి చేరింది. కొత్తగా నియమితులైన గుంటూరు మేయర్ కావేటి మనోహర్‌నాయుడును సమన్వయకర్తగా నియమించడాన్ని వైసీపీ క్యాడర్ వ్యతిరేకిస్తోంది. ఇక నరసరావుపేట, సత్తెనపల్లి నియోజకవర్గాల్లో కూడా వైసీపీలో అసమ్మతి తారాస్థాయికి చేరింది. ఈ రెండు నియోజకవర్గాలకు సంబంధించి సీఎం జగన్ చెప్పినా అసమ్మతి నేతలు మెట్టు దిగిరాలేదని తెలుస్తోంది.

నరసరావుపేట, చీరాలపై ఉత్కంఠ

బాపట్ల జిల్లాలో ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఒక్క చీరాల మాత్రమే పెండింగ్‌లో ఉంది. గురువారం విడుదల చేసిన రెండోజాబితాలో చీరాలతో పాటు పల్నాడు జిల్లా నరసరావుపేటకు చోటు దక్కలేదు. దీంతో ఈ రెండు సీట్ల విషయంలో టీడీపీ శ్రేణుల్లో ఉత్కంఠ కొనసాగుతోంది. నరసరావుపేట అభ్యర్థి విషయంలో టీడీపీ అధిష్ఠానం ఆచితూచి వ్యవహరిస్తోంది. నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు పేరుతో ఐవీఆర్ఎస్ సర్వే నిర్వహించింది. అయినా అభ్యర్థి విషయంలో అధిష్ఠానం ఇంకా నిర్ణయం తీసుకోలేదు.

బొప్పూడి సభ.. భారీగా సన్నాహాలు

- ఏర్పాట్లపై ఉమ్మడిగా కసరత్తు
- శరవేగంగా సభా వేదిక పనులు
- భద్రతా చర్యలపై ఎస్‌పీజీ బృందం సమీక్ష

చిలకలూరిపేట, మార్చి 14: టీడీపీ-జనసేన-బీజేపీ పొత్తు ఖరారు అయిన తర్వాత తొలిసారి చిలకలూరిపేట మండలం బొప్పూడి వేదికగా 17వ తేదీ ఆదివారం జరిగే బహిరంగ సభకు భారీగా సన్నాహాలు జరుగుతున్నాయి. సభకు ప్రధాని నరేంద్రమోదీ హాజరుకానున్న నేపథ్యంలో ఎస్‌పీజీ బృందం రంగంలోకి దిగింది. పటిష్టమైన బందోబస్తుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. భారీగా భద్రతా చర్యలు తీసుకుంటున్నారు. వేదిక వద్ద ఏర్పాట్లను ఎస్‌పీజీ బృందం గురువారం పరిశీలించింది. భద్రతా చర్యలపై కలెక్టర్ శివశంకర్, ఎస్పీ రవిశంకర్‌రెడ్డిలతో ఎస్‌పీజీ బృందం సమీక్షించింది. టీడీపీ నేతల నుంచి సభా ప్రాంగణానికి సంబంధించిన వివరాలను ఎస్‌పీజీ అధికారులు తీసుకున్నారు. ఉమ్మడి సభ వేదికగా ప్రధాని నరేంద్రమోదీ, టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, జనసేనాని పవన్‌కల్యాణ్ ఎన్నికల శంఖారావం పూరించనున్నారు. ఈ క్రమంలో సభను విజయవంతం చేసేందుకు మూడు పార్టీల నాయకులు సర్వశక్తులు ఒడ్డుతున్నారు. దాదాపు 15 లక్షల మంది సభకు హాజరయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. బొప్పుడి వద్ద జాతీయ రహదారికి అనుకుని ఉన్న 200 ఎకరాల్లో భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. సభా వేదిక పనులు శరవేగంగా జరుగుతున్నాయి. రెండు రోజులే సమయం ఉండటంతో యుద్ధప్రాతిపదికన పనులు చేస్తున్నారు. ఉమ్మడి కృష్ణా, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు జిల్లాల నుంచి ఎక్కువగా జనసమీకరణ చేయాలని నేతలు నిర్ణయించి ఆ మేరకు ప్రణాళికలు రూపొందించారు. సభకు హాజరయ్యే వారికి ఎటువంటి ఇబ్బందులు కలగని రీతిలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. హెలికాప్టర్లలో రానున్న ప్రధాని మోదీ, చంద్రబాబు, పవన్‌కల్యాణ్ కోసం ప్రత్యేకంగా హెలిప్యాడ్‌లను సిద్ధం చేస్తున్నారు. ఏర్పాట్లను మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పర్యవేక్షిస్తున్నారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, రామారావు, డాక్టర్ చదలవాడ అరవిందబాబు తదితర టీడీపీ నేతలు పరిశీలించారు.


బందోబస్తుపై టీడీపీ నేతలతో చర్చిస్తున్న కలెక్టర్ శివశంకర్, ఎస్‌పీజీ అధికారులు


సభావేదిక నిర్మాణ పనులను పరిశీలిస్తున్న టీడీపీ నాయకులు

కడవకుదురు శాండ్ ఫీల్డ్స్

- రైల్వేట్రాక్ సమీపంలో యథేచ్ఛగా తవ్వకాలు
- ఇసుక దిబ్బలు మాయమవుతున్నా పట్టని అధికారులు

చీరాల, మార్చి 14: ఎక్కడో మారుమూలన కాదు.. చినగంజాం, కడవకుదురు మధ్య రైల్వేట్రాక్ సమీపంలో ఆర్‌వోబీ పక్కన ఇసుక అక్రమతవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. అటుగా రాకపోకలు సాగించే వారందరూ ఈ అక్రమతవ్వకాలను చూసి విస్తుపోతున్నారు. దీంతో ఆ ప్రాంత ప్రజలు ఆ ప్రాంతానికి కేఎస్ఎఫ్(కడవకుదురు శాండ్ ఫీల్డ్స్) అని పేరు కూడా పెట్టారు. ఇంత జరుగుతున్నా అధికారులకు మాత్రం అక్కడ జరుగుతున్న ఇసుక తవ్వకాలు కనిపించడం లేదు. ఇసుక అక్రమ తవ్వకాలతో కొండలను తలపించే ఇసుక దిబ్బలు కనుమరుగవుతున్నాయి. భారీ గోతులు ఏర్పడుతున్నాయి. ఎన్‌జీటీ (నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్) ఉత్తర్వులు బేఖాతరు చేస్తూ ఎక్స్‌కవేటర్లతో తవ్వకాలు, భారీ స్థాయిలో రవాణా జరుగుతోంది. వీటికి సంబంధించి ఎవరన్నా ప్రశ్నిస్తే మైనింగ్, ఎస్ఈబీ(సెబ్), పోలీస్, రెవెన్యూ అధికారులు పొంతనలేని సమాధానాలు చెప్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఒకవేళ తవ్వకాలు, రవాణాకు అనుమతులు ఉంటే అధికారులు బహిరంగ ప్రకటన చేయాలని ప్రజలు కోరుతున్నారు.


ఎక్స్‌కవేటర్లతో ఇసుక తవ్వకాలు, టిప్పర్లతో రవాణా చేస్తున్న దృశ్యం

విజిలెన్స్ అధికారుల హల్‌చల్

బల్లికురవ, మార్చి 14: బల్లికురవ, సంతమాగులూరు, మార్టూరు మండలాల పరిధిలో వందల సంఖ్యలో ఫ్యాక్టరీలు, పదుల సంఖ్యలో గ్రానైట్ క్వారీలు పనిచేస్తున్నాయి. అయినా విజిలెన్స్ అధికారులు వాటి జోలికి వెళ్లలేదు. టీడీపీ టీడీపీ సానుభూతి పరుడు, అద్దంకి ఎమ్మెల్యే రవికుమార్ సమీప బంధువు అయిన కామేపల్లి లక్ష్మీప్రసాద్ నిర్వహిస్తున్న గ్రానైట్ ఫ్యాక్ట రీలు, క్వారీలే లక్ష్యంగా విజిలెన్స్ అధికారులు తనిఖీలతో హల్‌చల్ చేస్తున్నారు. నష్టాలతో మూసివేసి ఉన్న లక్ష్మీప్రసాద్ క్వారీల్లో తనిఖీలు చేసి, ఎలాగైనా జరిమానాలు విధించా లని విజిలెన్స్ అధికారులు శత విధాలా ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో గురువారం గురిజేపల్లి, మల్లాయపాలెం గ్రామాల పరిధిలోని లక్ష్మీప్రసాద్‌కు చెందిన కామేపల్లి ఎక్స్‌పోర్ట్స్, సాయిలక్ష్మీ, సామ్రాజ్యం గ్రానైట్ క్వారీలలో తనిఖీలకు కృష్ణా జిల్లా విజిలెన్స్ ఏడీ ప్రతాప్‌రెడ్డి 20 మంది సిబ్బందితో పాటు సంతమాగులూరు సీఐ నరసింహారావుతో కలిసి నాలుగు కార్లలో వచ్చారు. నష్టాలతో పనులు నిలిపివేసి మూసివేసిన ఆయా క్వారీల వద్దకు వచ్చిన అధికారులు లోపలికి వెళ్లి తనిఖీలకు సిద్ధమయ్యారు. అయితే లోపలికి వెళ్లే వీలులేక పోవడంతో అక్కడ ఉన్న నోటీస్ బోర్డును ఫొటోలు తీసుకుని వెనుదిరిగారు. నాలుగు రోజుల నుంచి ఇదేమాదిరిగా అధికారులు ఒక వ్యక్తికి చెందిన క్వారీల చుట్టూ తిరగడం ఏమిటని పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. టీడీపీ ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ బంధువు, మచిలీపట్నం ఎంపీ బాలశౌరితో లక్ష్మీప్రసాద్‌కు ఉన్న సంబంధాల నేపథ్యంలో ఆయనను టార్గెట్ చేశారని పలువురు భావిస్తున్నారు. తనకు ఎవరితో సంబంధాలు లేవని క్వారీ యజమాని అంటున్నా ప్రభుత్వ పెద్దల ఆదేశాలతో అధికారులు హడావుడి చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

సంతమాగులూరు మండలం గురిజేపల్లి వద్ద కామేపల్లి ఎక్స్‌పోర్ట్స్‌లో తనిఖీలకు వచ్చి మూతవేసి ఉండటంతో బయట ఉన్న విజిలెన్స్ అధికారులు




క్వారీలు పని చేయటం లేదని అంటించిన నోటీస్

సీఎం జగన్ రాజీనామా చేయాలి

- గ్రూప్-1 మెయిన్స్‌పై అభ్యర్థుల అభియోగాలను ధ్రువీకరించిన కోర్టు
- నైతిక బాధ్యత సీఎం జగన్, ఇప్పటి ఏపీపీఎస్సీ చైర్మన్‌లదే..

సత్తెనపల్లి మార్చి 14: ఏపీపీఎస్సీ ద్వారా నిర్వహించిన గ్రూప్-1 పోస్టుల ఎంపిక ప్రక్రియను హైకోర్టు తప్పుపట్టినందున, అందుకు సీఎం జగన్ నైతిక బాధ్యత వహించి తన పదవికి రాజీనామా చేయాలని సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఎంపిక ప్రక్రియను హైకోర్టు తప్పు పట్టిందని అన్నారు. మెయిన్స్ పరీక్షా పత్రాల రీ-వాల్యుయేషన్‌ను ప్రొఫెసర్ల చేత కాకుండా డిగ్రీ కళాశాలల అధ్యాపకులతో చేయించారని అభ్యర్థులు మోపిన అభియోగాన్ని కోర్టు నిర్ధారించిందన్నారు. దీనికంటే అవమానం ఈ ప్రభుత్వానికి ఇంకొకటి లేదన్నారు. ఏపీపీఎస్సీ చైర్మన్‌తో పాటూ సీఎం జగన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అప్పటి ఏపీపీఎస్సీ కార్యదర్శి సీతా రామాంజనేయులు అత్యున్నత నియామక ప్రక్రియ అయిన గ్రూప్-1 పోస్టుల ఎంపికను ఇష్టారాజ్యంగాచేశారని మండిపడ్డారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో నోటిఫికేషన్ ఇవ్వగా మెయిన్స్ ప్రక్రియ అంతా వైసీపీ ప్రభుత్వ పాలనలోనే జరిగిందన్నారు. అప్పటి ఏపీపీఎస్సీ చైర్మన్‌గావున్న ఉదయభాస్కర్‌ను ప్రక్కన పెట్టి కార్యదర్శిగా ఉన్న సీతారామాంజనేయులు అక్రమాలకు పాల్పడ్డారని, అనంతరం ఆ పదవిలోకి వచ్చిన గౌతమ్ సవాంగ్ దీనికంతా బాధ్యత వహించాలని కన్నా లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు.


బిలోలి కోర్టులో విచారణకు హాజరైన మాజీ మంత్రి ఆనందబాబు

బాబ్లీ కేసులో ఆనందబాబుకు సమన్లు

- బిలోలి కోర్టులో విచారణకు హాజరు

వేమూరు, మార్చి14: మహారాష్ట్రలోని బాబ్లీ ప్రాజెక్టు ఉద్యమం సందర్భంగా నమోదైనకేసులో మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు నక్కా ఆనందబాబుకు బిలోలి కోర్టు సమన్లు జారీ చేసింది. గురువారం ఆయన మాజీ మంత్రి దేవినేని ఉమతో పాటు బిలోలి కోర్టుకు హాజరయ్యారు. గోదావరి నదిపై మహారాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టు ఆనకట్ట ఏర్పాటు చేసింది. దిగువకు రావలసిన నీటిని సకాలంలో రానీయకుండా గేట్లు వేయడం జరిగింది. దీంతో తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సాగునీరు సకాలంలో అందక రైతులు ఇబ్బందులు పడుతున్న సమయంలో టీఆర్ఎస్ ప్రభుత్వంతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఉద్యమానికి శ్రీకారం చుట్టింది. ఉద్యమంలో మహారాష్ట్ర ప్రభుత్వం కేసులు నమోదు చేసింది. అందులో ఆనందబాబు పేరును కూడా చేర్చడం జరిగింది. సంబంధించిన కేసు విషయంపై బిలోలి కోర్టు తాజాగా సమన్లు జారీ చేయడంతో పాటు కోర్టులో విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. దీంతో ఆనందబాబు గురువారం విచారణకు కోర్టుకు హాజరయ్యారు. వారెంట్లు రీ కాల్ చేయాలని న్యాయవాదులు గింజుపల్లి సుబ్బారావు, కృష్ణారెడ్డిలు కోర్టును కోరడం జరిగింది. న్యాయవాదుల అభ్యర్థన మేరకు తాత్కాలికంగా కేసు విచారణను నిలుపుదల చేయడం జరిగింది.

రాష్ట్రంలో అడ్డగోలుగా ఇసుక దోపిడి

- ప్రజలే ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి...
- పెమ్మసాని, నాదెండ్ల


ఇసుక గుట్టలను పరిశీలిస్తున్న పెమ్మసాని నాదెండ్ల మనోహర్

కొల్లిపర, మార్చి 14: రాష్ట్రంలో ఎక్కడ చూసినా అక్రమ ఇసుక నిల్వలు కనిపిస్తున్నాయని దొంగల దోపిడీ కొనసాగుతోందని గుంటూరు పార్లమెంట్ టీడీపీ నేత డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గురువారం తెనాలి నియోజకవర్గం ప్రచారం కార్యక్రమంలో భాగంగా అత్తోటనుంచి కొల్లిపర వెళ్లే దారిలో అక్రమ ఇసుక నిల్వలు పరిశీలించిన సందర్భంలో ఆయన మాట్లాడారు. వైసీపీ నేతలు ఓ పక్క ఇసుకను దోచుకుంటూ సంక్షేమం అని చెప్పుకుంటు న్నారన్నారు. 25 టన్నుల నుంచి 30 టన్నుల వరకు వెళ్తున్న భారీ ఇసుక వాహనాలను గుర్తించడం జరిగిందన్నారు. ఆ ఇసుక వాహనాలు ఎక్కడకు వెళ్తున్నాయని ప్రశ్నించగా డ్రైవర్లు నోరు మెదపలేదన్నారు. ఈ సందర్భంగా జనసేన, టీడీపీ, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ పట్టపగలే అక్రమంగా తరలిస్తున్న ఈ ఇసుక వాహనాలకు అనుమతులు ఉన్నాయా, అర్ధరాత్రి సమయాల్లో తవ్వకాలకు అనుమతులు ఎవరిచ్చారని చూపాలని డిమాండ్ చేశారు. ఇలాంటి పాలకులకు యలా బుద్ధి చెప్పాలో ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు. ఈ సందర్భంగా స్థానికులు వచ్చి రాత్రి, పగలు అనే తేడా లేకుండా రోజుకు వెయ్యికి పైగా లారీ ట్రక్కులతో ఇసుకను తరలిస్తున్నారని, తాము ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదని వారి దృష్టికి తీసుకువచ్చారు.


తక్కెళ్లపాడు గ్రామంలో మాట్లాడుతున్న ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు

పల్నాడుకి తాగునీరుని అందిస్తాం

- ఎంపీ లావు, మాజీ ఎమ్మెల్యే యరపతినేని

దాచేపల్లి మార్చి14: గోదావరి జలాలను సాగర్ కుడికాలువలో కలిపి పల్నాడు ప్రాంతానికి తాగునీరు అందిస్తామని నరసరావుపేట టీడీపీ పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. గురువారం దాచేపల్లి మండలం తక్కెళ్లపాడు గ్రామంలో సర్పంచ్‌గా కిచ్చంశెట్టి లక్ష్మీనారాయణ ప్రమాణస్వీకార కార్యక్రమానికి టీడీపీ జనసేన ఉమ్మడి అభ్యర్థులుగా పోటీ చేయనున్న ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఎంపీ లావు కృష్ణదేవరాయలు మాట్లాడుతూ గత నాలుగేళ్ల క్రితం జలజీవన్ మిషన్ ద్వారా రూ.50 కోట్ల నిధులు తీసుకురావడం జరిగిందన్నారు. మెడికల్ కళాశాల ఏర్పాటుకు నిధులు తీసుకొచ్చి నిర్మాణం పూర్తిచేయడంతో పాటు మరికొద్ది రోజుల్లో ప్రజలకు అందుబాటులోకి రానుందని వివరించారు. ఎమ్మెల్యే అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు, తానుకలిసి గురజాల నియోజకవర్గంలో 50 కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మిస్తామని, రూ.50 కోట్లతో సైడ్ డ్రైన్స్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ముస్లింలకు షాదీఖానాలు, కమ్యూనిటీ హాల్స్ పంట పొలాలకు రహదారులు నిర్మిస్తామని తెలిపారు. మాజీ సీఎం చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. తిట్టడంతోనే ఓట్లు రావు.. పనిచేస్తేనే ఓట్లు వస్తాయని ఎంపీ లావు అధికార పార్టీ నేతలకు పరోక్షంగా సూచనలు చేశారు. యరపతినేని మాట్లాడుతూ.. పల్నాడులో కులాల కుంపటి పెట్టి రక్తపాతం సృష్టించాలని చూస్తున్నారని, టీడీపీ జనసేన కార్యకర్తలు సమన్వయాన్ని కోల్పోవద్దని అన్నారు. తక్కెళ్లపాడును గత టీడీపీ ప్రభుత్వం అన్నివిధాల అభివృద్ధి చేసిందని, మరో రెండు నెలల్లో రాష్ట్రంలో టీడీపీ జనసేన ఉమ్మడి ప్రభుత్వం రాబోతుంది. చెట్టినాడ్ సిమెంట్ ఫ్యాక్టరీలో ఉద్యోగాలిప్పిస్తాం అని యరపతినేని శ్రీనివాసరావు భరోసా ఇచ్చారు. కార్యక్రమాల్లో గుంటుపల్లి నాగేశ్వరరావు, కన్నా రజని, డాక్టర్ వున్నం నాగమల్లికార్జునరావు, కర్నాటి వరలక్ష్మి, బడిదల శ్రీనివాస్, వేముల వినోద్‌రెడ్డి, కామిశెట్టి శ్రీనివాస్, అక్కినపల్లి బాలయ్య, బాలాజీనాయక్, నర్రా పుల్లయ్య, పగడాల భాస్కరరావు, రుద్రాల అచ్చారావు, వేముల తిరుమలకుమార్, మామిడి చంద్రశేఖరరావు, బుర్రి కొండలు, చింతపల్లి హసన్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

పల్నాడు ప్రాంత అభివృద్ధికి కృషిచేస్తా

- ఏడోసారి టిక్కెట్ కేటాయించిన చంద్రబాబుకు కృతజ్ఞతలు
- గురజాల కూటమి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న యరపతినేని శ్రీనివాసరావు

పిడుగురాళ్ల, మార్చి14: గురజాల నియోజకవర్గం నుంచి రాబోయే ఎన్నికల్లో టీడీపీ జనసేన బీజేపీ ఉమ్మడి అభ్యర్థిగా పోటీచేసే అవకాశం కల్పించిన టీడీపీ అధినేత చంద్రబాబుకు యరపతినేని శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. రెండవ జాబితాలో గురజాల అభ్యర్థిగా పేరు ప్రకటించిన తరువాత యరపతినేని విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ 1994లో ఎన్టీఆర్ ఆశీస్సులతో రాజకీయాల్లోకి వచ్చానని, అప్పటి నుంచి గురజాల ప్రజలకు అండగా వుంటున్న తనకు వరుసగా ఏడోసారి గురజాల టిక్కెట్ ప్రకటించడం జరిగిందన్నారు. గతంలోనే గురజాల నియోజకవర్గంలో రూ.వేల కోట్లతో అభివృద్ధి చేశామని, కృష్ణా పుష్కరాల సమయంలో వేల కోట్లతో అభివృద్ధి చేసిన విషయాన్ని గుర్తుచేశారు. రేపటి ఎన్నికల్లో గెలుపొందిన తరువాత గురజాల ప్రాంత అభివృద్ధి, గురజాల ఓటర్ల సంక్షేమమే ధ్యేయంగా పనిచేయనున్నట్లు స్పష్టంచేశారు. మాచవరం మండలంలో సరస్వతి ఫ్యాక్టరీకి భూములిచ్చిన రైతులపై వైసీపీ నేతలు దౌర్జన్యాలకు పాల్పడితే రైతులకు అండగా ఉన్నందుకే జగన్ తనపై కక్షకట్టి అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టాలని చూశాడన్నారు. మొన్నటిదాకా వైనాట్ 175 అన్న జగన్ నేడు వైరాగ్యంతో ఓడినా ఇబ్బందేమి లేదన్నట్లు మాట్లాడుతున్నాడని అన్నారు. పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో పాటు గురజాల నియోజకవర్గంలో తానుకూడా సూపర్ సిక్స్ పథకాలను ప్రవేశపెట్టబోతున్నట్లు తెలిపారు. అదేవిధంగా గతంలో తాను చేపట్టిన పసుపు కుంకుమ, సీమంతం, షష్టిపూర్తి కార్యక్రమాలను కొనసాగించడంతో పాటు యువతకు జాబ్‌మేళాను అందుబాటులోకి తీసుకొస్తానన్నారు. తాగునీటి ప్రాజెక్టులు, కాల్వల ఆధునికీకరణతో చివరి భూముల వరకు సాగునీరు అందేలా చేస్తానని స్పష్టం చేశారు. పిడుగురాళ్ల బైపాస్ రహదారి, మెడికల్ కళాశాలను అసంపూర్తిగా ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ప్రారంభించారన్నారు. పల్నాడులో శాంతిని నెలకొల్పేందుకు తాను మొదటిసారి ఎమ్మెల్యే అయిన తరువాత కాంగ్రెస్ నేతల ఇళ్లకు కూడా వెళ్లి రాజీతో ఎన్నో గ్రామాల్లో ఫ్యాక్షన్ లేకుండా చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ వైసీపీ పాలనలో పురంశెట్టి అంకులు, దోమతోటి విక్రమ్‌తో పాటు మరెందరినో పొట్టన పెట్టుకోవడమే కాకుండా అక్రమమైనింగ్‌తో 8 మంది చిన్నారులు మృత్యువాత పడినా వైసీపీ నేతలు మాత్రం అక్రమ సంపాదనను వదలలేదన్నారు. ఈనెల 17న చిలకలూరిపేటలో జరిగే భారీ బహిరంగసభకు గురజాల నియోజకవర్గం నుంచి 30 వేల మంది పార్టీ శ్రేణులు హాజరయ్యేలా చూస్తున్నామన్నారు. సమావేశంలో గుంటుపల్లి నాగేశ్వరరావు, తురకా వీరస్వామి, షేక్ బాబావలి, మల్లెల ఆదినారాయణ, వడ్డవల్లి సర్వేశ్వరరావు, పాండురంగ శ్రీను, కామిశెట్టి రమేష్ కనిగిరి శ్రీను, మునగా వెంకట్, మేకల సాంబశివరావు, గండికోట వెంకటేశ్వర్లు, పణితి రవి, చెన్నారావు, ఖాశింసైదా, శివనాగు, అడపా శ్రీనుతో పాటు తదితర నేతలు పాల్గొన్నారు.

ధర్మం గెలిచింది : ప్రత్తిపాటి

- తన కుమారుడు శరత్‌కు బెయిల్ రావడంపై పుల్లారావు

చిలకలూరిపేట, మార్చి14: రాష్ట్ర ప్రభుత్వ అక్రమ కేసులపై న్యాయం గెలిచిందని, జగన్‌రెడ్డి నియంత నిర్ణయాలకు న్యాయవ్యవస్థ చెక్ పెట్టిందని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు గురువారం అన్నారు. జీఎస్టీ కేసులో తన కుమారుడు శరత్‌కు బెయిల్ లభించడంపై ప్రత్తిపాటి స్పందించారు. జీఎస్టీకి సంబంధించి ప్రత్యేక చట్టం, వ్యవస్థ ఉన్నా, అవేవీ పట్టించుకోకుండా శరత్‌ను జగన్‌రెడ్డి కక్ష పూరితంగా అరెస్టు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు న్యాయవ్యవస్థ జోక్యం చేసుకొని చట్టాలను కాపాడిందన్నారు. అవెక్సా కార్పొరేషన్ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను పొందే సమయానికి శరత్ కంపెనీలో ప్రవేశించలేదని, కేవలం 67 రోజులు మాత్రమే ఆ సంస్థలో డైరెక్టర్‌గా ఉన్నారని వివరించారు. జీఎస్టీ నేరాలకు సంబంధించి ప్రత్యేక చట్టం ఉందని, దానినికాదని ఐపీసీ కింద పోలీసులు కేసు ఎలానమోదు చేస్తారని పుల్లారావు ప్రశ్నించారు. శరత్ అరెస్టును ఖండిస్తూ తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ సంపూర్ణ మద్దతు తెలిపారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు అన్నారు. శరత్ త్వరగా జైలు నుంచి బయటకు రావాలని చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజలంతా పూజలు, ప్రార్థనలు చేశారని, అవన్నీ ఫలించాయన్నారు. 15 రోజులుగా నిరసనలు తెలిపిన తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. అధికారంలో ఉన్నవారు ప్రతిపక్షాలపై పోలీస్ వ్యవస్థను ప్రయోగించడం పెత్తందారీతనం అవుతుందని, ప్రజాస్వామ్యం కాదని, ఈ తరహా చర్యలు ప్రజాస్వామ్య మనుగడకు గొడ్డలిపెట్టని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న విపరీత పోకడల గురించి విద్యావంతులు, మేధావులు, ప్రజాస్వామ్య వాదులు ప్రశ్నించాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో నియంత పాలనకు ముగింపు పలికేలా ఓటు అనే ఆయుధాన్ని వినియోగించాలన్నారు.


చంద్రబాబుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మన్నవ మోహన కృష్ణ

అధినేత ఆదేశానుసారమే నడుస్తాం

- టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ

గుంటూరు,మార్చి 14(ఆంధ్రజ్యోతి): టీడీపీ అధినేత నారా చంద్రబాబు ఆదేశానుసారమే తాము నడుస్తామని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ అన్నారు. గురువారం ఆయన చంద్రబాబును కలిసి పశ్చిమ నియోజకవర్గ పరిస్థితి గురించి వివరించారు. తాజా పరిణామాల రీత్యా పశ్చిమ సీటు బీసీ అభ్యర్థికి కేటాయించాల్సి వచ్చిందని అధినేత తనతో చెప్పారని, ప్రకటించిన అభ్యర్థిని గెలి పించేందుకు కృషిచేయాలని కోరినట్లు మన్నవ తెలిపారు. అధినేత చంద్రబాబు ఆదేశానుసారమే పశ్చిమ కూటమి అభ్యర్థి గెలుపు కోసం ఐక్యంగా కృషచేస్తామని మన్నవ తెలిపారు.

లిఫ్ట్ ఇస్తారు.. దోచేస్తారు

- ఒంటరి ప్రయాణికులే లక్ష్యంగా దోపిడీ
- ఏపీకి చెందిన దంపతులు నల్లగొండ జిల్లాలో అరెస్టు

నల్లగొండ టౌన్, మార్చి 14: లిఫ్ట్ ఇస్తామంటూ ఒంటరి ప్రయాణికులను నమ్మించి కారులో ఎక్కించుకుని దారిదోపిడీకి పాల్పడిన ఏపీకి చెందిన దంపతులను నల్లగొండ జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. నల్లగొండ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ కె.శివరాంరెడ్డి ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఏపీలోని పల్నాడు జిల్లా సత్తెనపల్లికి చెందిన చిమట గోపీకృష్ణ తన మొదటి భార్యతో గొడవ పెట్టుకుని ఒంటరిగా ఉండేవాడు. సత్తెనపల్లికే చెందిన వితంతువు చింత మహేశ్వరి తన ఇద్దరు పిల్లలతో కలిసి జీవిస్తోంది. కారు డ్రైవర్ అయిన గోపీకృష్ణ, కూలి పనులు చేసుకునే మహేశ్వరి ఏడాది క్రితం వివాహం చేసుకున్నారు. గోపికృష్ణ, మహేశ్వరి దంపతులు తమ సంపాదన సరిపోకపోవడంతో సులభంగా డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా ఒంటరిగా ప్రయాణం చేసే వారిని లిఫ్ట్ పేరుతో నమ్మించి కారులో ఎక్కించుకుని దారిలో వారిని దోచుకోవాలని పథకం వేసుకున్నారు. ఈక్రమంలో హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో నివాసముండే దుగ్గి కృష్ణారావు తన స్వస్థలం సత్తెనపల్లి మండలం బూరుగుపాడులో ఈ నెల 10న జరిగిన తన బంధువు అంత్యక్రియల్లో పాల్గొని అదేరోజు రాత్రి తిరుగుప్రయాణం అయ్యాడు. ఈ క్రమంలో పిడుగురాళ్ల నుంచి హైదరాబాద్ వెళ్లేందుకు బస్సు కోసం ఎదురుచూస్తుండగా గమనించిన గోపీకృష్ణ దంపతులు తమ నాటకం మొదలుపెట్టారు. ముందుగా సిద్ధం చేసుకున్న అద్దె కారులో కృష్ణారావు వద్దకు వెళ్లి తామూ హైదరాబాద్ వెళుతున్నామని, లిఫ్ట్ ఇస్తామని నమ్మించి వాహనంలో ఎక్కించుకున్నారు. కారు నల్లగొండకు చేరుకోగానే దేవరకొండ రోడ్డులోని కొత్తపల్లి గ్రామ శివారుకు తీసుకెళ్లి ఆపారు. వెంటనే తమ వద్ద ఉన్న కత్తులను బయటకు తీసి కృష్ణారావును చంపేస్తామని బెదిరించి.. అతని వద్ద ఉన్న 15 గ్రాముల బంగారు గొలుసు తీసుకుని పరారయ్యారు. ఈ చోరీపై కృష్ణారావు 11వ తేదీన నల్లగొండ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు సీసీ ఫుటేజీల ఆధారంగా కారును గుర్తించారు. మర్రిగూడ బైపాస్‌లో బుధవారం సాయంత్రం వాహన తనిఖీలు చేపట్టి నిందితులను పట్టుకున్నారు. వారి నుంచి కారు, 15గ్రాముల బంగారు గొలుసు, రెండు కత్తులు స్వాధీనం చేసుకున్నారు.


బుక్‌లెట్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ ప్రకాశ్ చౌహాన్ తదితరులు

ఎస్ఆర్ఎంలో అంతర్జాతీయ పర్యావరణ సదస్సు

మంగళగిరిసిటీ, మార్చి14: మంగళగిరిలోని ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఆధునిక పర్యావరణ సమతుల్యత అనే అంశంపై మూడు రోజులపాటు జరిగే అంతర్జాతీయ నిపుణులసదస్సు గురువారం ప్రారంభమైంది. హైదరాబాద్‌లోని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ ప్రకాశ్ చౌహాన్ ఈ సదస్సును ప్రారంభించారు. ఎస్ఆర్ఎం ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సదస్సుకు వివిధ ప్రాంతాలనుంచి ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానంలో వందలాది మంది విద్యార్థులు, ప్రొఫెసర్లు హాజరయ్యారు. సెంటర్ ఫర్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆఫ్ వేస్ట్ టెక్నాలజీ (యూఎస్‌ఏ) ప్రొఫెసర్ ప్రకాశం టాటా కీలక ఉపన్యాసం అందించారు. యూనివర్సిటీ విద్యార్థులు తయారుచేసిన 165 పరిశోధనా రంగ ప్రచురణల్లో 106 ఆర్టికల్స్ క్యూవన్ జర్నల్స్‌లో ప్రచురితం కావడం విశేషమని డాక్టర్ రంగభాష్యం పేర్కొన్నారు. అనంతరం ప్రత్యేకంగా రూపొందించిన అబ్‌స్ట్రాక్ట్ బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ సలహాదారు ప్రొఫెసర్ వీఎస్ రావు, కోఆర్డినేటర్లు డాక్టర్ పంకజ్ పాఠక్, డాక్టర్ శోభశ్రీ కోదండరామన్ తదితరులు పాల్గొన్నారు.


మెరిసిన పసుపు ధర

- క్వింటాల్ ధర రూ.15 వేలకు పైగా అమ్మకం

దుగ్గిరాల, మార్చి 14: పసుపు క్వింటాల్ ధర రూ.15వేలను దాటి పలికింది. స్థానిక పసుపుమార్కెట్‌యార్డులో గురువారం జరిగిన వేలంలో 847 బస్తాల పసుపును రైతులు వ్యాపారులకు విక్రయించారు. పసుపు ధర గరిష్టంగా కొమ్ములు క్వింటాల్‌కు కనిష్ఠ ధర రూ.10,450, గరిష్ఠ ధర రూ.15,400 మోడల్ ధర రూ.15,311 పలికాయి. కొమ్ములు క్వింటాల్‌కు కనిష్ఠ ధర రూ.10,450, గరిష్ఠ ధర రూ.15,400 మోడల్‌ధర రూ.15,311 పలికాయి. ఆశాజనకంగా పసుపు ధర పెరుగుదల కొనసాగుతుండటంతో రైతులు వేచిచూసే ధోరణిలో ఉండడంతో విక్రయాలకు ముందుకు రావడంలేదు.

అమరావతిపై ఆగని విచ్ఛిన్నం..

- ఇప్పటికే రాష్ట్రాన్ని అథోగతి పట్టించిన జగన్‌రెడ్డి
- 1549వ రోజుకు రైతుల ఆందోళనలు


తుళ్లూరు రైతు ధర్నా శిబిరంలో నినాదాలు చేస్తున్న మహిళలు, రైతులు

తుళ్ళూరు, మార్చి14: సీఎం పదవి నుంచి తాను దిగిపోయే ముందుకూడా రాజధాని అమరావతిని విచ్ఛినం చేయటం కోసం సీఎం జగన్‌రెడ్డి ప్రయత్నం చేయటం దుర్మార్గమైన చర్య అని 33 వేల ఎకరాలు భూములు త్యాగంచేసిన రైతులు అన్నారు. బిల్డ్ అమరావతి సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతు కూలీలు, మహిళలు చేస్తున్న ఆందోళనలు గురువారంనాటికి 1549వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రైతుధర్నా శిబిరాల నుంచి పలువురు మాట్లాడుతూ.. భూ సమీకరణ చేసి అమరావతి నిర్మాణం చేయాల్సి ఉండగా.. సేకరించిన భూములను వెనక్కి ఇచ్చేసి అమరావతి మాస్టర్ ప్లాన్‌ను నాశనం చేయాలని సీఎం జగన్‌రెడ్డి కుట్రపన్నారన్నారు. 217 చదరపు కిలోమీటర్ల పరిధిలో నిర్మితం కావల్సిన అద్భుతమైన అమరావతి నగరం రూపురేఖలు మార్చివేసి జగన్‌రెడ్డి సునకానందం పొందాలనుకుంటున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. చీకటి జీవోలు, రహస్య గెజిట్‌లతో ఐదేళ్ల పాలన కు పారదర్శకత లేకుండా చేశారని దుయ్యబట్టారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం అమరావతిని అభివృద్ధి చేయమని తీర్పుచెప్పినా పట్టించుకోని నియంత సీఎం పాలనలో రాజధాని విధ్వంసానికి గురైందని, ఇలాంటి సీఎం రాష్ట్రాభివృద్ధి గురించి ఏం పట్టించుకుంటాడని అన్నారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. దీపాలు వెలిగించి బిల్డ్ అమరావతి, జై ఆంధ్రప్రదేశ్ అంటూ నినాదాలు చేశారు. రాజధాని 29 గ్రామాల్లో రైతుల, మహిళల ఆందో ళనలు కొనసాగాయి.

వలిగొండ - కుక్కడం మధ్యన

డబ్లింగ్‌కు నోటిఫికేషన్ జారీ

గుంటూరు, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): గుంటూరు - బీబీనగర్ రైల్వే డబ్లింగ్ ప్రాజెక్టులో కీలకమైన వలిగొండ - కుక్కడం సెక్షన్ విద్యుద్దీకరణతో రెండో మార్గం నిర్మాణానికి దక్షిణ మధ్య రైల్వే టెండర్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఇంజనీరింగ్ ప్రొక్యూర్‌మెంట్ కన్‌స్ట్రక్షన్ (ఈపీసీ) విధానంలో టెండర్ పిలిచింది. మొత్తం 75 కిలోమీటర్ల పొడవునా ఈ సెక్షన్ నిర్మాణం జరగనుంది. ఇందులో వలిగొండ వద్ద మూసీ నదిపై భారీ వంతెన నిర్మాణం కూడా చేపట్టాల్సి ఉంటుంది. అలానే ఎస్ఎస్‌పీ లెఫ్ట్ మెయిన్ కెనాల్ పైనా హైలెవల్ బ్రిడ్జీ నిర్మించాలి. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి రూ.853.08 కోట్లు ఖర్చు అవుతుందని రైల్వేశాఖ అంచనా వేసింది. టెండర్ అప్‌లోడింగ్ ఇప్పటికే ప్రారంభం కాగా ప్రీబిడ్ సమావేశం వచ్చే నెల 26వ తేదీన జరగనుంది. జూన్ 6వ తేదీన టెండర్‌ను ఖరారు చేస్తారు. మొత్తం 33 నెలల వ్యవధిలో ఈ ప్రాజెక్టుని పూర్తి చేయాల్సి ఉంటుందని రైల్వే శాఖ నిబంధనల్లో పొందుపరిచింది.

విద్యార్థులతో పనులు ..

- మండిపడుతున్న తల్లిదండ్రులు

కారంపూడి, మార్చి 14: మండల కేంద్రమైన కారంపూడిలోని బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హైస్కూల్లో అక్కడి ఉపాధ్యాయులు విద్యార్థులతో పనులు చేయించడం వివాదా స్పదంగా మారుతుంది. హెచ్ఎం అనంతశివ విద్యార్థులతో స్కూల్ గ్రౌండ్ ఊడిపించడం, క్లాస్ రూమ్‌లను శుభ్రం చేయించడం, బరువులు మోపించడం, కోడిగుడ్లు, కూరగాయలు ఒలిపించడం వంటి పనులు చేయిస్తున్నారు. చదువు చెప్తారని పాఠశాలకు పంపిస్తుంటే పనులు చేయించడమేంటని విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



పాఠశాలలో పనులు చేస్తున్న విద్యార్థులు

1,27,998 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు గురువారం 1,36,004 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా అందులో 1,27,998 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ జాయింట్ డైరెక్టర్ కాకుమాను శ్రీనివాసరావు తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 93,750 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	9000	19000
నెంబరు. 5	10500	19000
273	13000	14500
341	10000	19000
4884	11000	15800
సూపర్ 10	--	--
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	8000	21000
బ్యాడిగి	10000	19800
దేవనూరు డీలక్స్	10000	18000
తెల్లకాయలు	5000	12500

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.18
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	111, 119,130
చికెన్ విత్ స్కిన్	210.00
చికెన్ స్కిన్ లెస్	220.00

బాపట్ల వార్తలు

◆ బాపట్ల ◆ వేమూరు ◆ రేపల్లె

అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ ఆనందబాబు

● ప్రచారంలో మాజీ మంత్రి ఆనందబాబు తనయుడు అఖిలేష్



వెల్లటూరులో ప్రచారం నిర్వహిస్తున్న మాజీ మంత్రి ఆనందబాబు తనయుడు అఖిలేష్

భట్టిప్రోలు, మార్చి 14: నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నడిపించిన నిబద్ధత గల నాయకుడు నక్కా ఆనందబాబు అని ఆయన తనయుడు అఖిలేష్ అన్నారు. మండలంలోని వెల్లటూరు గ్రామంలో సూపర్ సిక్స్ పథకాలపై గురువారం రాత్రి జరిగిన ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొని తండ్రి తరఫున ప్రచారం నిర్వహించారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ, సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా నారా చంద్రబాబునాయుడు పాలన సాగిస్తారని ఆయన బాటలోనే మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అభివృద్ధిని చేసి చూపించారని మరలా గెలిపిస్తే మరింతగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తారని అఖిలేష్ ఓటర్లను అభ్యర్థించారు. ప్రజలందరూ ఆనందబాబుకు అండ గా నిలవాలని టీడీపీ - జనసేన ఉమ్మడి అభ్యర్థిగా నిలబడిన ఆనందబాబును ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకటసుబ్బయ్య, మండల కన్వీనర్ వాకా శేషుబాబు, క్లస్టర్ ఛైర్మన్ మోటూరు పుణ్య శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు వాకా వెంకటనారాయణ, టీడీపీ ఎన్ఆర్ఐ విభా గం పమిడిముక్కల మణికంఠ, నాయకులు వేములపల్లి జగన్నాధరావు, కాట్రగడ్డ నాగమల్లేశ్వరరావు, డొక్కా రామస్వామి, పమిడిముక్కల సాంబశివరావు, పోతార్లం క రాజేష్, రాంబాబు, దాసు, కేతావత్ రమేష్, నీలా జోజిబాబు పాల్గొన్నారు.

పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈవో

పిట్టలవానిపాలెం, మార్చి 14: మండలపరిధిలోని చందోలు గ్రామ పంచా యతిలో హబిబుల్లా స్ట్రీట్‌లోని మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎంఈవో-1 ఉయ్యూరి వెంకటేశ్వరరావు గురువారం సందర్శించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎంఈవో-1మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులకు అంకి త భావనతో విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యా ర్థులకు ప్రభుత్వం అందించే మౌలిక సదుపాయాలను వారికి అందేవిధంగా ప్రధానోపాధ్యాయుల చూడాలన్నారు. విద్యార్థులకు అందించే జగనన్న గోరుముద్దలో ఎటువంటి లోపాలు లేకుండా ఎండీఎం నిర్వాహకులు అందజేసేవిధంగా చూడాలన్నారు. పాఠశాలలోని రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని అఫ్జలున్నీసా తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం ప్యాడ్‌ల పరిశీలన

పిట్టలవానిపాలెం, మార్చి 14 : మండలపరిధిలోని సంగుపాలెం పోలింగ్ కేంద్రంలో ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు కలెక్టర్ పర్యవేక్షణలో పిట్టలవానిపాలెం తహీల్దార్ కె.స్ఫూర్తి సూచనల మేరకు గురువారం ఈవీఎం ప్యాడ్‌లను పరిశీలించారు. సంగుపాలెం ఎన్నికల పరిశీలకులు మహ్మద్ రహంతుల్లా, బీఎల్‌వో బూసమ్మలతోపాటు సర్పంచ్ ఎనికేపల్లి శివకుమారి, ఎంపీటీసీ సభ్య లు చెన్ను బోయన గంగయ్య, టీడీపీ, వైసీపీ గ్రామ అధ్యక్షులు కడియాల ప్రసాద్, పొన్నం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలలో 25శాతం సీట్లు కేటాయింపు

బాపట్ల, మార్చి 14 : విద్యాహక్కు చట్టం అనుసరించి ప్రైవేట్ పాఠశాలలో 27 శాతం సీట్లు పేద వర్గాల ప్రజలకు నామ మాత్రపు ఫీజుతో విద్య నేర్చుకునే అవకాశం ప్రభుత్వం కల్పించినట్లు అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎంవీ సుధాకర్ తెలిపారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను గురువారం ఆయన ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-2025 విద్యా సంవత్సరానికి ఒకటో తరగతిలో ప్రవేశాల కోసం బాపట్ల జిల్లాలోని 214 ప్రైవేట్ పాఠశాలలో ధరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 25 ఆఖరు తేది అన్నారు. కావున 5 సంవత్సరాలు నిండిన పిల్లల తల్లిదండ్రులను తమ నివాస ప్రాంతం లోని సచివాలయం, మండల విద్యావనరుల కేంద్రంలో ఆన్‌లైన్ ధరఖాస్తు చేసుకోవాలన్నారు. పిల్లల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగజ్యోతి, అసిస్టెంట్ ఏఎంవో డాక్టర్ బి.మోజెస్, సైదావలి, టి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

బాపట్ల, మార్చి 14: పట్టణంలోని తాడిపాపయ్య వీధిలో నివసిస్తున్న పేద శివనాయుడు గురువారం మృతి చెందటంతో కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే కోన రఘుపతి సహకారంతో వైసీపీ పట్టణ కార్యదర్శి ఇనపగోళ్ళ రంగారావు రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. కాపుసేవాసంఘం అధ్యక్షుడు ఇక్కుర్తి శ్రీనివాసరావు సహకారంతో సభ్యులు రూ.10వేలు బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో వెంకటప్పయ్య, పిల్లిశేఖర్, కోటయ్య, కె.సుబ్బారావు పాల్గొన్నారు.

రేపు రక్తదాన శిబిరం

కర్లపాలెం, మార్చి 14: రక్తదానం చేయండి ప్రాణాలను కాపాడండి అని కర్లపాలెం తహసీల్దార్ నిర్మలానందబాబా అన్నారు. కర్లపాలెంలోని శ్రీవాసవీ ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఈనెల 16వ తేదీన అమరజీవి పొట్టి శ్రీరాము లు జయంతి సందర్భంగా బాపట్ల జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. రక్తదాన శిబిర కరపత్రాలను తహసీల్దార్ నిర్మలానందబాబా నిర్వాహకులతో కలిసి గురువారం కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పొట్టి శ్రీరా ములు సేవాసమితి అధ్యక్షుడు బొలిశెట్టి రాంబాబు, కార్యదర్శి కోడూరి చంద్రశేఖరరావు, ఇంకొల్లు పోలీసురావు, కార్యదర్శి మోడి శ్రీనివాసరావు, టి.వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా చెక్కు అందజేత

కర్లపాలెం, మార్చి 14: కర్లపాలెం మండలంలోని సమ్మెటవారిపాలెం పంచాయతీ పరిధిలో గల కొత్తపాలెం గ్రామానికి చెందిన అలుమోలు నాగిరెడ్డి గుండెపోటుతో మృతి చెందగా అతని భార్యకు వైఎస్సార్ బీమా నగదును గురువారం సర్పంచ్ పిట్టు నాగాంజనేయరెడ్డి, సచివాలయ సిబ్బందితో కలిసి అందజేశారు.

కౌంటింగ్ కేంద్రాల్లో పూర్తి రక్షణ ఏర్పాట్లు చేయాలి

● అధికారులకు కలెక్టర్ పి.రంజిత్‌బాషా ఆదేశాలు



స్ట్రాంగ్‌రూమ్‌లను పరిశీలిస్తున్న కలెక్టర్ పి.రంజిత్‌బాషా, ఎస్పీ వకుల్ జిందాల్

బాపట్ల, మార్చి 14 : రాబోవు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గ కౌంటింగ్ కేంద్రంలో పూర్తి రక్షణ చర్యలతోపాటు కౌంటింగ్‌కు అవసరమైన అన్ని ఏర్పాట్లు సక్రమంగా చూసుకోవాలని సంబంధితాధికారులను కలెక్టర్ పి.రంజిత్‌బాషా ఆదేశించారు. బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంను గురువారం ఎస్పీ వకుల్ జిందాల్, జాయింట్ కలెక్టర్ సి.హెచ్ శ్రీధర్‌లతో కలిసి కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలు, పార్లమెంట్, అసెంబ్లీసెగ్మెంట్‌లకు సంబంధించిన స్ట్రాంగ్‌రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాలను సంబంధిత ఆర్‌వోలతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ పూర్తయిన వెంటనే సంబంధిత పోలింగ్ అధికారులు ఈవీఎంలను కౌంటింగ్ హాల్లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లలో అందజేయటంలో ఎటువంటి గందరగోళం లేకుండా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. అదేవిధంగా కౌంటింగ్ కేంద్రాల వెలుపల కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయవల్సిందిగా ఎస్పీ వకుల్ జిందాల్‌కు సూచించారు. కార్యక్రమంలో డీఆర్‌వో సత్తిబాబు, ఆర్‌వోలు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

పేద మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

బాపట్ల, మార్చి 14 : పేద మహిళల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందని కలెక్టర్ పి.రంజిత్‌బాషా అన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లో వైఎస్సార్ ఈబీసీ నేస్తం పథకం కింద లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందించే కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ పి.రంజిత్‌బాషా, ఎమ్మెల్యే కోన రఘుపతి కలిసి లబ్ధిదారులకు చెక్కు రూపంలో నగదు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ ఏఈవో చిట్టిబాబు, సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణే లక్ష్యంగా భద్రతా చర్యలు చేపట్టాలి

బాపట్ల, మార్చి 14: రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా అవసరమైన రోడ్డు భద్రతా చర్యలు సకాలంలో చేపట్టాలని కలెక్టర్ పి.రంజిత్‌బాషా సంబంధితాధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరంలో రోడ్డు భద్రతా కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చేపడుతున్న కార్యక్రమాలను జిల్లా రవాణాధికారి సురేష్ వివరించారు. దేశంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో 50శాతం పైగా యువత మృత్యువాత పడుతున్నదని, రోడ్డుప్రమాదాలు నివారించేందుకు తమశాఖ ఆధ్వర్యంలో అన్ని కళాశాలలు, హైస్కూళ్ళల్లో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. కలెక్టర్ పి.రంజిత్‌బాషా మాట్లాడుతూ జిల్లాలోని పట్టణాలలో అన్ని ప్రధాన కూడళ్ళను క్షుణ్ణంగా పరిశీలించి సిగ్నల్స్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. జాతీయ రహదారి వెంబడి ఉన్న కళాశాలలు ఉన్న ప్రాంతాలలో ప్రమాదాలు జరగకుండా సైన్‌బోర్డులు, డేంజర్‌గుర్తులు, డైవర్షన్‌బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని హైవే అధికారులను ఆదేశించారు. ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ పోలీసుశాఖపరంగా ప్రమాదాలు నివారించుటకు తీసుకున్న చర్యలను వివరించారు. సమావేశంలో నేషనల్ హైవే అధికారి వెంకటదీపక్, క్రైమ్ డీఎస్పీ జగదీష్‌నాయక్, డీసీహెచ్ఎస్ శేషుకుమార్, ప్రజారవాణాశాఖ డీఎం శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం



ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న నామన వెంకటశివన్నారాయణ తదితరులు

బాపట్లటౌన్, మార్చి 14: నియోజకవర్గం జనసేనపార్టీ కార్యాలయంలో 11వ ఆవిర్భావ దినోత్సవాన్ని జనసేన నాయకులు నిర్వహించారు. గురువారం ఈ సందర్భంగా నియోజకవర్గ జనసేన సమన్వయకర్త నామన వెంకటశివన్నారాయణ మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన, టీడీపీ, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ గెలుపు తథ్యమన్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఆరాచకపాలన కొనసాగిస్తుందని మరికొద్ది రోజుల్లోనే రాష్ట్రంలోని ప్రజలు వైసీపీకి చరమగీతం పాడటం తథ్యమన్నారు. రాజధానిలేని రాష్ట్రంగా చేసి మూడు రాజధానులు అంటూ ప్రజల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అయోమయం సృష్టిస్తున్నాడని విమర్శించారు. కార్యక్రమంలో వివిధ మండలాల జనసేన నాయకులు హుస్సేన్‌బేగ్, జిడుగు విజయమాధురి, సుజిత, ఊసా మాధవి, అరమళ్ళ సుజిత,షేక్.ఆసీఫ్, షేక్ కరీముల్లా, ఊసా శివరామప్రసాద్, మాడసాని బాలాజి, సుధాకరరావు, వెంకటేశ్వర్లు, శ్యామ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో కూటమిదే విజయం

● జనసేన పార్టీ సీనియర్ నాయకుడు మెండు సుబ్బారావు

రేపల్లె, మార్చి 14: రానున్న ఎన్నికల్లో జనసేన, టీడీపీ, బీజేపీ కూటమిదే విజయం అని జనసేన పార్టీ సీనియర్ నాయకులు, న్యాయవాది మెండు సుబ్బారావు అన్నారు. గురువారం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన 11వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే సోదరుడు అనగాని శివప్రసాద్ మాట్లాడుతూ జనసేన పార్టీ 11 సంవత్సరాలుగా ప్రజల పక్షాన నిలబడి వీరోచిత పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ప్రజల సంక్షేమం అభ్యున్నతి కోసం అధినేత పవన్ కల్యాణ్ చేస్తున్న కృషి మరువలేనిదని ప్రజలందరూ కూటమికి మద్దతుగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పంతాని మురళీధరరావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, జనసేన పార్టీ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్, టీడీపీ నాయకులు రేపల్లె సురేష్, తదితరులు పాల్గొన్నారు.

కూటమితోనే రాష్ట్రాభివృద్ధి : నర్రా సుబ్బయ్య

రేపల్లె, మార్చి 14: వైసీపీ అవినీతి అరాచక ప్రభుత్వానికి తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని నిజాంపట్నం జడ్పీటీసీ టీడీపీ సీనియర్ నాయకులు నర్రా సుబ్బయ్య అన్నారు. గురువారం నిజాంపట్నం మండలం ఆముదాలపల్లి పంచాయతీలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మత్తి భాస్కరరావు ఎగురవేశారు. ఈ సందర్భంగా సుబ్బయ్య మాట్లాడుతూ టీడీజీ, జనసేన, బీజేపీలకు రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరికి అండగా నిలిచి విజయానికి కృషి చెయ్యాలన్నారు. జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మత్తి భాస్కరరావు మాట్లాడుతూ ప్రజల పక్షాన నిరంతరం 11 సంవత్సరాలుగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఎలాంటి పదవులు ఆశించకుండా వారికి అండగా ఉంటూ పోరాటాలు నిర్వహిస్తున్నారన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టీడీపీ, జనసేన, బీజేపీలకే ప్రజలు అండగా ఉండి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బొమ్మిడి రామకృష్ణ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల పరిశుభ్రతకు క్లాప్‌మిత్రాల సేవలు ఎనలేని కృషి

బాపట్లరూరల్, మార్చి 14 : గ్రామీణ ప్రాంతాల్లో క్లాప్‌మిత్రాలు పారిశుధ్య పనులు చేస్తూ గ్రామాలను పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దటంలో ఎనలేని కృషి చేస్తున్నారని బాపట్ల ఎంపీడీవో పర్రె విజయ్‌కుమార్ అన్నారు. గురువారం బాపట్ల మండలం ఈస్ట్‌బాపట్ల పంచాయతీ పరిధిలోని నందిరాజుతోట ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్ వద్ద ఘన వ్యర్థాల నిర్వాహణ, చెత్త నుంచి సంపద తయారీ గురించి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పారిశుధ్య కార్మికుల జీతభత్యాల విషయంలో వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో శ్రద్ధ వహించాలని తెలిపారు. అనంతరం ఘన, ద్రవవ్యర్థాల నిర్వాహణ గురించి ఈవోపీఆర్డీ పులి శరత్‌బాబు శిక్షణ ఇచ్చారు. ఈస్ట్‌బాపట్ల పంచాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, క్లాప్‌మిత్రాలు, షెడ్‌మిత్రాలు పాల్గొన్నారు.

లక్ష్యాన్ని ఎంచుకుని విద్యను అభ్యసించాలి

భట్టిప్రోలు, మార్చి 14: విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని విద్య లో రాణించాలని మండలంలోని వెల్లటూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కె.అరుణకుమారి అన్నారు. స్థానిక పాఠశాలలో పదో తరగతి చదువుచున్న విద్యార్థులకు గురువారం మోటివేషన్ తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పూర్వ హెచ్‌ఎం కనపర్తి నిరీక్షణరావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. యన మాట్లాడుతూ లక్ష్యాత్మంగా కృషి చేయడం ద్వారా రానున్న పదో తరగతి పరీక్షల్లో ఉన్నత ఫలితాలు సాధించవచ్చునన్నారు. దాతలు కంచ ర్ల నిర్మలబాబు, కంచర్ల సుజాత రూ.10 వేలు విలువ కలిగిన పరీక్షా మెటీరియల్స్‌ను 90మంది విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కె.అరుణకుమారి, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

నేడు శివకల్యాణం

బాపట్ల, మార్చి 14 : శ్రీశైల దేవస్థానం నిర్వాహణలో శుక్రవారం శివకల్యాణ మహోత్సవం బాపట్ల టౌన్ హాల్లో నిర్వహిస్తున్నట్లు ధృతి సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సంస్థ అధ్యక్షులు కళ్ళం హరినాధరెడ్డి తెలిపారు. లోకకల్యాణార్థం నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగంగా సాయంత్రం 4గంటలకు చీలురోడ్డు రామమందిరం దగ్గర నుంచి టౌన్‌హాలు వరకు దివ్యరథ శోభాయా త్ర జరుగుతుందన్నారు. భక్తులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

రేషన్ డీలర్ భాస్కరరావు మృతి

కర్లపాలెం, మార్చి 14 : మండలంలోని దమ్మనవారిపాలెంలోని చౌకధరల దుకాణాల డీలర్‌లు ఇమడాబత్తిన భాస్కరరావు అనారోగ్యంతో మృతి చెందారు. కర్లపాలెం మండలం రేషన్ డీలర్స్ అసోసియేషన్ సభ్యులు భాస్కరరావు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎం.పరమానందకుమార్, వెంకటేశ్వరరావు, శివశంకర్, శ్రీనివాసరావు, రాజు పాల్గొన్నారు.

ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆర్థికసాయం

బాపట్లటౌన్, మార్చి 14: పట్టణంలో తాడిపాపయ్య బజారులో పేద కుటుంబానికి చెందిన దివ్యాంగుడు నెల్లూరు నాగేశ్వరరావు అనారోగ్యంతో మృతి చెం దటంతో ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ యూత్ సభ్యులు మట్టి ఖర్చుల నిమిత్తం రూ.5 వేలు ఆర్థికసాయం అందజేసినట్లు గౌరవాధ్యక్షుడు వెజెండ్ల శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండ్రెడ్డి గోపి, బత్తుల యజ్ఞసురేష్‌లు పాల్గొన్నారు.

బాపట్ల మండలంలో పోలీసు కవాతు

బాపట్ల రూరల్, మార్చి 14 : బాపట్ల మండలంలో అప్పికట్ల గ్రామంలో బాపట్లరూరల్ సీఐ శ్రీహరి ఆధ్వర్యంలో పోలీసు కవాతును గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీహరి మాట్లాడుతూ రానున్న ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో ఎటువంటి గొడవలు, అల్లర్లకు పాల్పడకుండా ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసులకు సహకరించాలని తెలిపారు.

ఆశీల వసూళ్ళకు వేలం

● కూరగాయల మార్కెట్‌కు వాయిదా

బాపట్ల, మార్చి 14 : బాపట్ల మున్సిపల్ కార్యాలయంలో గురువారం చేపలు, మాంసం, కూరగాయల మార్కెట్‌లలో ఆశీలు వసూళ్ళు చేసుకునేందుకు వేలంపాట నిర్వహించారు. చేపలమార్కెట్‌కు నిర్వహించిన వేలంపాటలో వేల్పుల కోటేశ్వరరావు రూ.2లక్షల21వేలకు పాడుకున్నారు. మాంసం మార్కెట్, జంతువధశాలకు నిర్వహించిన వేలంపాటలో మురికిపూడి శ్రీనివాసరావు రూ.2 లక్షల79వేలకు పాడుకున్నారు. కూరగాయల మార్కెట్‌కు వేలంపాట నిర్వహించగా పోటీదారులు రాకపోవటంతో తిరిగి ఈనెల 22న నిర్వహిస్తామని వాయిదా వేశారు. గత ఏడాదితో పోలిస్తే ఆదాయం నామమాత్రంగానే పెరిగింది. వేలంపాట నిర్వహించినవారిలో మున్సిపల్ ఆర్‌వో సుబ్బారావు, మేనేజర్ లక్ష్మయ్య, శానిటరి ఇన్‌స్పెక్టర్ డి.కొండయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ఒత్తిడి లేకుండా పది పరీక్షలు రాయాలి

కర్లపాలెం, మార్చి 14 : పదో తరగతి విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలని పది విద్యార్థులకు సమాజసేవకులు మోపర్తిజాన్ తెలిపారు. మండలంలోని ప్రాథమిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 60 మంది 10వ తరగతి విద్యార్థులకు ప్రధానోపాధ్యాయిని అపర్ణ ఆధ్వర్యంలో మోపర్తిజాన్ విద్యార్థులకు పరీక్ష అట్టలను గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మిషన్స్ డైరెక్టర్ స్టీవ్‌కొలిన్స్, ముదులూరి శ్రీనివాసరాజు, సీహెచ్. నాగ బసవయ్య, తిరుపతిరావు, పి.రాజు, రమేష్, విజయలక్ష్మి, మాణిక్యమ్మ, అరలమ్మ పాల్గొన్నారు.

బహుజన భేరీ జయప్రదం చేయాలి

● బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కాగిత కోటేశ్వరరావు

బాపట్ల,మార్చి 14 :బహుజన సమాజ్‌పార్టీ వ్యవస్థాపకులు కాన్షీరాం జయంతి సందర్భంగా ఈనెల 15వ తేదీన విజయవాడలో నిర్వహించే బహుజనభేరి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆపార్టీ జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరరావు కోరారు. దీనికి సంబంధించిన కరపత్రాలను గురువారం నల్లమోతువారిపాలెం ఎస్సీకాలనీలో ఆవిష్కరించి ప్రజలకు పంపిణీ చేశారు. పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరవుతారు. బహుజనులంతా కలిసిరావాలని ఆయన కోరారు.

బాక్సర్ నాగబాబుకు అభినందనలు

● ఇండియా ఓపెన్ అంతర్జాతీయ పోటీల్లో రజత పతకం కైవసం

గుంటూరు(తూర్పు), మార్చి14: గత నెలలో ఢిల్లీలో జరిగిన వాకో ఇండియా ఓపెన్ అంతర్జాతీయ పోటీల్లో జరిగిన కిక్ బాక్సింగ్ క్రీడలో ఉమ్మడి గుంటూరు జిల్లా, రెపల్లె మండలం, కారుమూరి గ్రామానికి చెందిన యాసం కోటి నాగబాబు అద్భుత ప్రదర్శన కనబరిచాడు. 23 దేశాలు పాల్గొన్న పోటీల్లో కోటి నాగబాబు అత్యున్నత ప్రదర్శనతో ఇండియా 3వ స్థానంలో నిలిచి రజత పతకం కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా గురువారం డీఎస్‌వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చీఫ్ కోచ్ వెంకటేశ్వరరావు పాల్గొని కోటి నాగబాబును అభినందించారు. జిల్లా కలెక్టర్ వేణుగోపాలరెడ్డి దృష్టికి తీసుకువచ్చి తమ వంతు సహకారం అందిస్తానని చీఫ్ కోచ్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కోచ్ పవన్‌కుమార్ పాల్గొన్నారు.



కోటి నాగబాబును అభినందిస్తున్న చీఫ్ కోచ్ వెంకటేశ్వరరావు

రేపల్లె అభివృద్ధి అనగానితోనే సాధ్యం : ఉప్పాల

రేపల్లె, మార్చి 14: రేపల్లె అభివృద్ధి చెందాలంటే మనమందరం అనగానికి అండగా ఉండి గెలుపు దిశగా కృషి చేయాలని టీడీపీ సీనియర్ నాయకులు ఉప్పాల సత్యనారాయణ అన్నారు. గురువారం నిజాంపట్నం మండలం ప్రజ్ఞం పంచాయతీలో పలు గ్రామల్లో బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. జగన్మోహన్‌రెడ్డి చేసే అవినీతి అక్రమాలను ప్రజలకు వివరించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో యువతకు ఉపాధి కావాలన్నా చంద్రబాబుతోనే సాధ్యమన్నారు వైసీపీ నుంచి టీడీపీలోకి పెరుగుతున్న వలసలతో జగన్‌రెడ్డి సైకో లక్షణాలు రెట్టింపయ్యాయని విమర్శించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి యువతకు ఉద్యోగాలు కల్పించటంలో పూర్తిగా విఫలం చెందారన్నారు. రానున్న ఎన్నికల్లో జనసేన, టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావటం ఖాయమన్నారు. అధికార పార్టీ జగన్మోహన్‌రెడ్డి ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసిన అంతిమ విజయం టీడీపీ, జనసేనదేనన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు కొక్కు దేవిక, తుంగల శ్రీనివాసరావు, ఉప్పాల నాగ య్య, విరియాల రంగారావు, ఎం రామకృష్ణ, శివకృష్ణ, ఆర్ కల్యాణ్, ఎ.ప్రసాద్, జీ జానకీరామయ్య, ఎస్ వెంకట్రామయ్య, మోర్ల వెంకట్రావు, ఏడుకొండలు, టి.ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో ఇంటింటికి కరపత్రాలను అందిస్తున్న టీడీపీ నాయకులు

ధర్నాలు, రాస్తారోకోలు వద్దు

● విచారణలో వాస్తవాలు వెలికి తీస్తాం ● డీఎస్పీ మురళీకృష్ణ



విచారణ చేసి తగిన చర్యలు తీసుకుంటామని చెబుతున్న డీఎస్పీ మురళీకృష్ణ

కొల్లూరు, మార్చి 14: విచారణలో వాస్తవాలు వెలికి తీసి తద్వారా ఘర్షణలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామ ని, ధర్నాలు, రాస్తారోకోలు చేపట్టవద్దంటూ డీఎస్పీ మురళీకృష్ణ మరొక సామాజిక వర్గీయులకు సూచించారు. గురువారం మండలపరిధిలోని పెసర్లంక, ఆవులవారిపాలెం, గాజుల్లంక తదితర గ్రామాల్లో ఉన్న ఒక సామాజిక వర్గీయులు ఈనెల 10వ తేదీన మరొక సామాజిక వర్గం వారు తమ సామాజిక వర్గం వారిపై అకారణంగా దాడులు చేసి ద్విచక్ర వాహనాలు దగ్ధం చేయడంతోపాటు తమవారిపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడంపై బుధవారం రాత్రి పెసర్లంక శివాలయం వద్ద సమావేశమై గురువారం కొల్లూరులో ధర్నా, రాస్తారోకో చేసి అధికారులకు వినతిపత్రం ఇచ్చేందుకు తీర్మానించుకున్నారు. సమాచారం తెలుసుకున్న డీఎస్పీ మురళీకృష్ణ, సీఐ రామకృష్ణ, ఎస్ఐ రవీంద్రారెడ్డిలతో పెసర్లంక గ్రామానికి చేరుకుని అక్కడి శివాలయంలో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ దేవాలయాల వద్ద జరిగే ఉత్సవాల్లో వారికేం పని అని, వారు వచ్చి అల్లరి చేస్తూ ఘర్షణకు పాల్పడి తమ వారిపై దాడులు చేయడంతో పాటు అక్రమ కేసులు పెడుతున్నారని, పోలీసులు కూడా వారికే మద్దతు ఇస్తూ తమ సామాజికవర్గానిదే తప్పు అన్నట్లుగా చెబుతున్నారని ఆరోపించారు. తిరునాళ్లలో కోడి కత్తులు వెంట తెచ్చుకుని తమ వారితో ఘర్షణ పడిన క్రమంలో అదే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి గాయపడటంతో ఆ నింద తమపై వేసి మా వారే కోడి కత్తితో పొడిచారంటూ తప్పుడు కేసులు పెట్టారని, వాటిని వెంటనే రద్దు చేసి తమ వారిని విడిచి పెట్టాలన్నారు. ఇప్పటి వరకు ఆ సామాజిక వర్గం వారిపై కేసు కూడా నమోదు చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. దీంతో డీఎస్పీ స్పందిస్తూ వారిపై కూడా కేసు నమోదు చేసి కొంతమందిని అదుపులోకి తీసుకున్నారని వివరించారు. కొల్లూరులో నాలుగు చోట్ల పికెటింగ్ ఏర్పాటు చేస్తామని, దీంతో పాటు అల్లర్లు, దాడులపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను రాబట్టి తద్వారా సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని డీఎస్పీ తెలిపారు. మరొక సామాజిక వర్గీయుల నుంచి రాస్తారోకోలు, ధర్నాలు చేయమని లిఖిత పూర్వకంగా తీసుకున్నారు.

టీడీపీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ప్రచారం

వేమూరు, మార్చి 14: మండలంలోని బలిజేపల్లి గ్రామంలో గురువారం సాయంత్రం గ్రామ పార్టీ ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచారంలో బాపట్ల పార్లమెంటరీ స్థాయి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దొప్పలపూడి సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఓటరును కలిసి టీడీపీ మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. జగన్ పాలనలో జరుగుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. మహిళలకు ప్రత్యేకంగా విడుదల చేసిన టీడీపీ మ్యానిఫెస్టో పథకాలను వివరంగా తెలియజేశారు. నియోజకవర్గంలో ఆనందబాబును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి తరపున...

కొల్లూరు, మార్చి 14 : వేమూరు నియోజకవర్గ టీడీపీ, జనసే న ఉమ్మడి అభ్యర్థి నక్కా ఆనందబాబు తరుపున టీడీపీ, జనసేన పార్టీల నాయకులు ప్రచారం నిర్వహించారు. గురువారం సా యంత్రం మండల పరిధిలోని జువ్వలపాలెం, తిప్పలకట్ట గ్రా మాల్లో టీడీపీ మండల అధ్యక్షుడు మైనేని మురళీకృష్ణ, మాజీ ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూదనప్రసాద్‌లు ఇంటింటికి తిరుగుతూ ఉమ్మడి అభ్యర్థి ఆనందబాబుకు ఓటు వేయాలని కోరుతూ బాబు సూపర్‌సిక్స్ పథకాల కరపత్రాలను ఓటర్లకు పంపిణీ చేశారు. ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు యా ర్లగడ్డ శ్రీనివాసరావు, కుడితిపూడి బసవయ్య, యలవర్తి కోటేశ్వరరావు, వేములపల్లి మోహనకృష్ణ, సుంకర శ్రీను, జీఎల్‌జీ భగవాన్, గుమ్మడి సాంబశివరావు, దివి సీతారామయ్య, రావుల రమేష్, దొడ్డపనేని వెంకటేశ్వరరావు, గొరికపూడి ప్రసాద్, కాసరనేని మోహన్, మున్నంగి విజయ్, బుర్రి జగన్, శిగిలిశెట్టి రాఘవరావు, తోట సాంబయ్య, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



లంక గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

కౌలు రైతులు ఈక్రాప్ తప్పనిసరిగా చేయించుకోవాలి

● జిల్లా వ్యవసాయ శాఖాధికారి రామకృష్ణ

నగరం, మార్చి 14: రైతులు కౌలు రైతులు ఈక్రాప్ తప్పనిసరిగా చేయించుకోవాలని బాపట్ల జిల్లా వ్యవసాయ శాఖాధికారి వై.రామకృష్ణ అన్నారు. గురువారం నగరం రైతు భరోసా కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ సీజన్ పంట జరిగే నమోదు తుది జాబితాను అన్ని రైతు భరోసా కేంద్రాల్లో డిస్‌ప్లే చేశారన్నారు. అనంతరం రైతు భరోసా కేంద్రం వీఏఏలతో శాఖాపరమైన అంశాలపై రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రేపల్లె వ్యవసాయ సంచాలకులు ఎస్‌డీ అక్తర్ హుస్సేన్, ఏవో రమేష్ బాబు, ఏఈవో నాగశ్రీనివాసరావు, వీఏఏలు పాల్గొన్నారు.

సచివాలయాల ద్వారా ప్రజలకు మేలైన సేవలు

అమృతలూరు, మార్చి 14: ప్రజలకు సేవలందించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు చేపడు తున్నారని రాష్ట్ర మంత్రి మేరుగు నాగార్జున తెలిపారు. గురువా రం మండలపరిధిలోని పెదపూడిలో గ్రామ సచివాలయంను మంత్రి ప్రారంభించారు. రానున్న ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. ఆయన వెంట నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు, బుడా ఛైర్మన్ దేవినేని మల్లికా ర్జునరావు, ఎంపీపీ నరేంద్రకుమార్, సర్పంచ్ పెదపూడి ఆనంద బాబు, స్థానిక నేతలు తదితరులున్నారు.

లోకేష్‌ను కలిసిన శ్రీనివాసరావు


లోకేష్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న శ్రీనివాసరావు

చీరాల, మార్చి 14: టీడీపీ చీరాల అసెంబ్లీ టిక్కెట్ ఆశిస్తున్న తిరువీధుల శ్రీనివాసరావు గురువారం ఉండవల్లిలో ఆపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను కలిశారు. పుష్పగుచ్ఛం అందజేశారు. గత కొంతకాలంగా చీరాల నియోజకవర్గం లో తాను నిర్వహించిన కార్యకలాపాలను లోకేష్‌కు వివరించినట్లు ఆయన అనుయాయులు చెప్పారు.

పది పరీక్షలకు సర్వం సిద్ధం

చీరాలటౌన్, మార్చి 14: పదో తరగతి పరీక్షలు ఈనెల 18వ తేదీ నుంచి ప్రారంభమవుతున్నాయి. ఆయా పోలీస్ స్టేషన్‌లకు సెట్ 1, సెట్ 2 ప్రశ్నపత్రాలు చేరాయి. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో సుమారు 2068 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఏరోజు జరిగే పరీక్ష పేపర్‌ను అదేరోజు గంట ముందు మాత్రమే స్టేషన్ నుంచి తీసుకురానున్నట్లు విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

చినగంజాం, మార్చి 14: ప్రతిఒక్కరూ పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలని సంతరావూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కోట్ల కీర్తిసరోజ్ అన్నారు. 104 ఫ్యామిలీ డాక్టర్‌లో భాగంగా కడవకుదురు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలను గురువారం ఆమె పరిశీలించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలోని అంగన్‌వాడీ సెంటర్‌కు ఫ్యాను, చాప, గ్రామంలోని ఐదు అంగన్‌వాడీ కేంద్రాలకు చాపలను వైద్యాధికారి తన సొంత నిధులతో అందజేశారు. కార్యక్రమంలో 104 డీఈవో పొదిలి రాఘవ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వదన, ఎం.రమ్య, మర్రి శారద, తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి అందజేత

మార్టూరు, మార్చి 14: మండలంలోని కోలలపూడి జడ్పీ హైస్కూల్లో పదో తరగతి విద్యార్థులకు గురువారం పూర్వ విద్యార్థులు పరీక్ష సామగ్రిని అందజేశారు. హైస్కూల్‌లో ఉన్న 60 మంది విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు బాలకృష్ణ చేతులమీదుగా పరీక్ష సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు పాపారాయుడు, లక్ష్మయ్య, శైలజ, ఆదిలక్ష్మి, ఉపాధ్యాయులు రామకోటి, శ్రీను, రవి పాల్గొన్నారు.

యద్దనపూడి ఎస్‌ఐగా జీవీ చౌదరి బాధ్యతల స్వీకరణ

యద్దనపూడి(మార్టూరు), మార్చి 14: యద్దనపూడి పోలీస్ స్టేషన్ ఎస్‌ఐగా జీవీ చౌదరి గురువారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. 2019 నుంచి 2021వరకు ఇక్కడ అయన ఎస్‌ఐగా పనిచేశారు. మరల రెండోసారి ఎస్‌ఐగా యద్దనపూడి స్టేషన్‌కు వచ్చారు. ఇప్పటివరకు పనిచేసిన నాగ శ్రీను స్థానంలో జీవీ చౌదరి ఎస్‌ఐగా బదిలీపై వచ్చారు.

స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకోవాలి

పంగులూరు, మార్చి 14: సార్వత్రిక ఎన్నికలు శాంతియుతంగా, స్వేచ్ఛాయుత వాతవరణంలో నిర్వహించేలా ప్రజలందరూ సహకరించాలని కోరుతూ గ్రామాలలో బీఎస్ఎఫ్ దళాలు గురువారం మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. మండలంలోని చందలూరు, నూజెళ్లపల్లి గ్రామాలలో జరిగిన మార్చ్‌ఫాస్ట్ సందర్భంగా సీఐ శివరామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో ప్రతివ్యక్తి స్వేచ్ఛగా తన ఓటుహక్కు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ తిరుపతిరావు, పోలీస్ సిబ్బంది, బీఎస్ఎఫ్ దళాలు పాల్గొన్నారు.

చీరాల వైసీపీలో ఆమంచి కలకలం!

చీరాల, మార్చి 14: గత కొంతకాలంగా మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ వేస్తున్న అడుగులపై వైసీపీలో కలకలం సాగుతోంది. ఆమంచి అనుచరులకు కూడా స్పష్టత లేకుండా పోతోంది. రోజుకో పుకారు షికారు చేస్తోంది. వైసీపీ నుంచి వైదొలగినట్లా, కొనసాగుతున్నట్లా, వైదొలిగితే ఏపార్టీ నుంచి పోటీ చేస్తారు.. ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తారా అనే అంశాలపై చర్చ సాగుతోంది. ఈనేపథ్యంలో గురువారం ఆయన సమీప బంధువు చీరాల కూరగాయల మార్కెట్ సెంటర్లో ఏర్పాటు చేసిన నూతనమాల్ ప్రారంభోత్సవానికి ఆమంచి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అంతకుముందు పలువురు ఆమంచి అనుచరులు ఆయన వాహనానికి ముందు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈక్రమంలో స్థానిక ప్రజల్లో ఆమంచి వర్గం అడుగులుపై చర్చ జరిగింది. ఇప్పటికే ఆమంచి వర్గంలోని పలువురు కౌన్సిలర్లు, నాయకులు ఎమ్మెల్యే బలరాం, వెంకటేష్‌లతో జతకట్టారు. అయితే మిగిలిన వర్గం ఆమంచినే అనుసరిస్తున్నారు. ఈనేపథ్యంలో వైసీపీ కలహాల కాపురంగానే కొనసాగుతుందని భావిస్తున్నారు.

చిరు దుకాణాలపై సర్వే

బల్లికురవ, మార్చి 14: గ్రామాలలో చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటుచేసి చిరు దుకాణాలు నిర్వహిస్తున్న వివరాలపై సచివాలయ ఇంజనీరింగ్ సిబ్బంది సర్వే నిర్వహిస్తున్నారు. మండలంలోని 21 పంచాయతీలలో జిల్లా పరిశ్రమల శాఖ ఆదేశాలతో ఈ సర్వే జరుగుతుంది. గురువారం మండలంలోని ముక్తేశ్వరం గ్రామంలో ఉన్న దుకాణాలు, పాలకేంద్రాల వివరాలను సేకరించారు. ఎలాంటి సబ్సిడీ రుణాలు వచ్చాయి, లైసెన్స్‌లు పొంది ఉన్నారా లేదా అనే వివరాలను సేకరంచి ప్రత్యేక యాప్‌లో పంపుతున్నారు. ఈ సర్వే ద్వారా వ్యాపారులకు మునుముందు ప్రభుత్వ పథకాలు అందుతాయని సర్వే అధికారులు చెబుతున్నారు. అన్నివివరాలు సేకరించడంపట్ల చిరు దుకాణాల వారు మాత్రం మునుముందు ప్రభుత్వం తమపై పెనాల్టీలు వేసే అవకాశం ఉందని ఆందోళనలో ఉన్నారు.

గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

» ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు


ఎమ్మెల్యే ఏలూరిని సత్కరిస్తున్న పర్చూరు నియోజకవర్గ గిరిజనులు

మార్టూరు, మార్చి 14: రాష్ట్రంలో గిరిజనుల బలోపేతం లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ పని చేస్తుందని ఆపార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికను ఏర్పాటుచేయనున్నట్టు చెప్పారు. గురువారం మండలంలోని ఇసుకదర్శిలోగల క్యాంపు కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ గిరిజన ఆత్మీయ సమావేశంలో ఏలూరి మాట్లాడారు. గిరిజనులను ఆర్థికంగా, రాజకీయంగా బలోపేతం చేయడమే టీడీపీ లక్ష్యమన్నారు. గిరిజనుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేసేందుకు టీడీపీ మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చిందన్నారు. వచ్చే తెలుగుదేశం ప్రభుత్వంలో గిరిజన ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎస్టీలు ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా వారి ఆర్థిక పరిపుష్టి కోసం కృషి చేస్తామన్నారు. సమావేశానికి నియోజకవర్గం నుంచి భారీగా గిరిజనులు తరలివచ్చారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు తిరుమల శెట్టి శ్రీనివాసరావు, పాలపర్తి కోటేశ్వరరావు, రాచూరి కుమార్, పొన్నరసు వెంకటేశ్వర్లు, పాలపర్తి శ్రీనివాసరావు, ఆవుల వెంకటేశ్వర్లు, కుంభ ప్రసాద్, సూర్య నాయక్, యందేటి కోటేశ్వరరావు, మల్ల వెంకటేశ్వర్లు, అద్దూర్ వెంకటేశ్వర్లు, ఇండ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన సమాజం యువత ఓటుతోనే సాధ్యం


మార్టూరులోని వీరగంధం డిగ్రీ కళాశాలలో యువ ఓటర్లతో ఎమ్మెల్యే ఏలూరి

మెరుగైన సమాజం కావాలంటే నవతరం, యువతరం ఓటర్లు తమ ఓటును వజ్రాయుధంలాగా ఉపయోగించి సమాజాభివృద్ధికి కృషిచేసే వారిని ఎన్నుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. గురువారం మార్టూరులోని వీరగంధం శ్రీనివాస డిగ్రీ కళాశాలలో వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో తొలిసారిగా ఓటు హక్కు వినియోగించుకునే యువతీ యువకులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఏలూరి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, భవిష్యత్తు యువత తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉందన్నారు. సమాజం పట్ల బాధ్యత గలిగిన వ్యక్తులను ఎన్నుకోవాలన్నారు. ఉపాధి కోసం యువత వలసబాట పట్టడానికి సీఎం జగన్ కారణ మన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ ప్రజలను మభ్యపెట్టి పదవిలోకి వచ్చిన జగన్ అరాచకపాలనకు భయపడిన కంపెనీలు రాష్ట్రం నుంచి పరారయ్యాయన్నారు. అమరావతి రాజధానిగా ఉన్నట్లయితే ఎంతో మంది యువతకు మనదగ్గరే ఉపాధి లభించేదన్నారు. ప్రస్తుత పరిస్థితులలో రాష్ట్రానికి దూరదృష్టి గలిగిన ముఖ్యమంత్రి అవసరమన్నారు. ఎంతో కష్టపడి చదువుకుని, సమాజానికి ఏదైనా చేయాలనే లక్ష్యంతో సొంతంగా వ్యవసాయ అనుబంధ పరిశ్రమ ఏర్పాటుచేసి వేలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పించానని చెప్పారు. రాజకీయంగా సేవ చేయాలనే లక్ష్యంతో రెండు సార్లు ఎమ్మెల్యేగా పర్చూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన ఏలూరి సాంబశివరావుకు కళాశాల డైరెక్టర్ వీరగంధం శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ రావి అంకమ్మ చౌదరి స్వాగతం పలికారు. కార్యక్రమంలో పొగడదండ రవి కుమార్, కన్నెగంటి శ్రీనివాసరావు, షేక్ ఫరూక్, మువ్వా శరత్‌చంద్ర తదితరులు పాల్గొన్నారు.

నిరంకుశ వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపాలి

» జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్


మాట్లాడుతున్న జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్

పర్చూరు, మార్చి 14: నిరంకుశ, విధ్వంసకర వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపటమే లక్ష్యంగా పనిచేయాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపూడి విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పర్చూరులో గురువారం తెలుగుదేశం, జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. తొలుత స్థానిక బొమ్మల సెంటర్‌లోని వంగవీటి మోహన్‌రంగా, ఎన్టీఆర్, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు షేక్ షంషుద్దీన్, జనసేన మండల కన్వీనర్ విన్నకోట అజయ్ కుమార్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపేందుకే జనసేన, టీడీపీ, బీజేపీ కూటమిగా ఏర్పడిందన్నారు. కలసికట్టుగా పనిచేసి రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు కారంపూడి సందీప్ తేజ, శంకరశెట్టి చిరంజీవి, తోట మణి, తులసి సునీల్, దీర్ఘాల రమేష్ నాయుడు, కొసనా యశ్వంత్, అచ్చుకోలు సతీష్, కందా సురేంద్ర, శీలం కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు కోడూరి శేషబ్రహ్మాంచారి, కొండ్రగంటి శివనాగేశ్వరరావు, దూళిపల్లి వెంకటస్వామి, అగ్నిగుండాల వెంకటకృష్ణారావు, చెరుకూరి శ్రీధర్(చింపయ్య), మామిడిపాక హరిప్రసాద్, శ్రీరాం వెంకటసుబ్బారావు, షేక్ గౌస్, శిరిగిరి నాగేశ్వరరావు, కోటా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

చీరాల: జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పలుచోట్ల పార్టీ జెండాలను ఎగురవేశారు. చీరాల ఏరియా వైద్యశాలలో గర్భిణులకు, బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చినగంజాం: మండలంలోని కడవకుదురులో గురువారం జనసేన పార్టీ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జనసేన మండల ప్రధాన కార్యదర్శి అడుసుమల్లి హరిబాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సందు శ్రీనివాసరావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కట్టిబోయిన సుబ్బారావు, తోట అశోకచక్రవర్తి, జి.వసంతరాయుడు, షేక్ షబీర్, తదితరులు పాల్గొన్నారు.

రసాభాసగా మున్సిపల్ సమావేశం

» అధికార పార్టీ కౌన్సిలర్లు అత్యుత్సాహం
» టీడీపీ కౌన్సిలర్లు సమస్యలపై ప్రశ్నిస్తుండగా జోక్యం
» మధ్యలోనే ముగించివెళ్లిన చైర్‌పర్సన్


సమావేశంలో వాదులాడుకుంటున్న అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్లు

అద్దంకిటౌన్, మార్చి 14: అద్దంకి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం రసాభాసగా సాగింది. గురువారం కౌన్సిల్ హాల్‌లో జరిగిన మున్సిపల్ సాధారణ సమావేశం కేకలు, అరుపులతో ప్రారంభమైన కొద్దిసేపటికే ముగిసింది. సమావేశానికి చైర్‌పర్సన్ ఏస్తేరమ్మ అధ్యక్షత వహించారు. ప్రతిపక్ష టీడీపీ కౌన్సిలర్లు తిరుపతమ్మ, రజినీ సమస్యలపై గళమెత్తారు. అయితే, జీరో అవర్ సమయంలోనే సమస్యలను తెలియజేయాలని మున్సిపల్ అధికారులు పేర్కొన్నారు. జీరో అవర్‌లో సభ్యులెవరూ ఉండకపోతుండటంతో ఆయా వార్డులలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ముందుగా వివరిస్తున్నట్టు చెప్పారు. ఆ సమయంలో 20వ వార్డు అధికారపార్టీ కౌన్సిలర్ కోటేశ్వరరావు జోక్యం చేసుకుని సిబ్బంది అందరూ పనిచేస్తున్నారని కేకలు వేయడంతో సమావేశంలో గందరగోళం నెలకొంది. తమ సమస్యలపై చైర్‌పర్సన్, అధికారులు స్పందించకుండా అధికార పార్టీ కౌన్సిలర్ స్పందించడంతో టీడీపీ కౌన్సిలర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ సమయంలోనే మిగిలిన వైసీపీ కౌన్సిలర్లు కూడా మాట్లాడటంతో టీడీపీ కౌన్సిలర్లు కల్పించుకోవడంతో సమావేశంలో గందరగోళం నెలకొంది. దీంతో సమావేశంలో ఏమి జరుగుతుందో అర్థంకాని పరిస్థితి నెలకొంది. ఈక్రమంలో చైర్‌పర్సన్ ఏస్తేరమ్మ సమావేశంలో పెట్టిన 15 అంశాలను ఆమోదిస్తున్నట్టు చెప్పి సమావేశం నుంచి బయటకు వెళ్లిపోయారు. దీంతో సమావేశంలో సభ్యులందరూ మిన్నకుండడంతో సమావేశం ముగిసింది.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి


మాట్లాడుతున్న కొండయ్య

వేటపాలెం(చీరాల), మార్చి 14: రాష్ట్రం బాగుపడాలన్నా, యువత భవిష్యత్ బాగుండాలన్నా చంద్రబాబు మరలా ముఖ్యమంత్రి కావాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎంఎం కొండయ్య అన్నారు. వేటపాలెం మండలం పందిళ్లపల్లిలోని నెహ్రూ బొమ్మ రోడ్డులో గురువారం రాత్రి బూత్ ఇన్‌చార్జ్‌లు, కుటుంబ సాధికారులు , తదితరులతో నిర్వహించిన శిక్షణ సమావేశంలో కొండయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. బీసీ డిక్లరేషన్‌తో బీసీ సాధికారితకు మార్గం సుగమమైందన్నారు. సూపర్ సిక్స్, ఇతర సంక్షేమ పథకాల అమలుతో పాటు అభివృద్ధికి సంపదను సృష్టించగల వ్యక్తి చంద్రబాబు ఒక్కరేనన్నారు. భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో నాయకులు బొగ్గుల పార్థసారథి, నాసిక వీరభద్రయ్య, గుత్తి వీరప్రసాదరావు, కౌతవరపు జనార్ధనరావు, గుత్తి రామాంజనేయులు, వీరబ్రహ్మం, లింగమూర్తి, కిరణ్‌కుమార్, బండారు వెంకటసుబ్బారావు, గంజి పురుషోత్తమ్, బుర్ర కవిత, యర్రా శివనాగమల్లేశ్వరి, బుద్ది దుర్గామల్లేశ్వరి, దేవన విజయలక్ష్మి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు

పర్చూరు, మార్చి 14: ఎన్నికల విధులు, నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని పర్చూరు నియోజకవర్గ ఎన్నికల అధికారి, రెవెన్యూ డివిజన్ అధికారి గంధం రవీందర్ అన్నారు. గురువారం స్థానిక అద్దంకి నాంచారమ్మ కల్యాణ మండపంలో ఎన్నికల నిర్వహణకు నియమితులైన సెక్టార్ అధికారులు, వీఆర్వోలు, పంచాయతీ కార్యాదర్శులు, బీఎల్‌వోలకు కోడ్ ఆఫ్ కాండక్ట్(ఎంసీసీ) అమలు, ఈవీఎం పని విధానంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

ఆర్వో రవీందర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించే విధంగా అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. ఎలాంటి అసాంఘిక చర్యలకు తావు లేకుండా పోలీసు అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ముందస్తుగా గుర్తించిన సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక దృష్టిసారించి ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్‌లు సీహెచ్ సుబ్బయ్య, కె.సంధ్యశ్రీ, వై.నాగరాజు, మెహర్‌బాబు, ఎం.ప్రవీల, ఫణీంద్ర బాబు, ఎంపీడీవోలు శ్రీనివాసరెడ్డి, శ్రీదేవి, వరప్రసాద్, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు అందరి హక్కు

చీరాలటౌన్, మార్చి 14: ఓటు హక్కు ఒక వజ్రాయుధమని, ప్రజాస్వామ్యంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరి హక్కు అని తహసీల్దార్ నాసరయ్య అన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాల యంలో ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యం - ఓటరు విజ్ఞాన చైతన్యం కరపత్రాలు ఆవిష్కరించారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఓటు విలువను తెలుసుకుని వారి హక్కును రక్షించుకోవాలన్నారు.

కార్యక్రమంలో ప్రతినిధులు కోట వెంకటేశ్వరరెడ్డి, నాగవీరభద్రాచారి, యలమందారెడ్డి, రామారావు, ఊ టుకూరి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, శర్మ, మేడా ప్రసాద్, నిర్మలమ్మ, కళ్యాణి, ప్రసాదరావు, మణిబాబు, హరిబాబు, బాబురావు, లోహియా తదితరులు పాల్గొన్నారు.

భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం

కారంచేడు(పర్చూరు), మార్చి 14: ఎన్‌హెచ్ 167 కింద భూములు కోల్పోయిన రైతులకు నేషనల్ హైవే యాక్ట్ ప్రకారం నష్టపరిహారం చెల్లించటం జరుగుతుందని చీరాల ఆర్‌డీవో సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. భూములు కోల్పోతున్న రైతుల వివరాలు, భూమి విస్తీర్ణం, నష్ట పరిహార వివరాలు తదితర అంశాలపై సంబంధిత రైతులతో ఆర్‌డీవో గురువారం తహసీల్దార్ కార్యాలయం సమీపంలో సమావేశం నిర్వహించారు. రెవెన్యూ సిబ్బంది ద్వారా రైతుల వివరాలు, కోల్పోతున్న విస్తీర్ణాన్ని చదివి వినిపించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మెహర్ కుమార్, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పది విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత

ఇంకొల్లు, మార్చి 14: ఇంకొల్లు రోటరీక్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని గంగవరం ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు గురువారం పరీక్షా సామగ్రి అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు కరి కమలేశ్వరరావు విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందజేసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నార్నె సమత, ఉపాధ్యాయులు దుర్గ, సుమలత, విజయలక్ష్మి, రాధ, జానకి, జయశంకర్, కృష్ణవేణి, సిబ్బంది పాల్గొన్నారు.

తేనెటీగల పెంపకంపై అవగాహన

చీరాల, మార్చి 14: మండలంలోని తోటవారిపలెంలో గురువారం ఔత్సాహిక రైతులకు తేనెటీగల పెంపకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వి.శ్రీనివాసరావు, ప్రొఫెసర్ ఎస్ఆర్ కోటేశ్వరావు, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.సుశీల, ప్రొటెక్ట్ సంస్థ ప్రతినిధి చంద్రారెడ్డి తేనెటీగల పెంపకంలో మెలకువలను వివరించారు. అందుకు ప్రభుత్వపరంగా అందే చేయూతను వివరించారు. ఆదాయ వనరులను తెలుపుతూ ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు తేనెటీగల పెంపకం దోహదపడుతుందన్నారు. రైతుల సందేహాలను నివృత్తి చేశారు.

వరసిద్ధి వినాయకుడికి ప్రత్యేక పూజలు


ప్రత్యేక అలంకరణలో వరసిద్ధి వినాయకుడు

బల్లికురవ, మార్చి 14: బల్లికురవ గ్రామంలో ఇటీవల నూతనంగా ప్రతిష్ఠ జరిగిన వరసిద్ధి వినాయక స్వామి దేవాలయ 16 రోజుల పండగ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా గ్రామస్థులు పెద్దఎత్తున దేవాలయానికి చేరి ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈసందర్భంగా వరసిద్ధి వినాయకుడిని ప్రత్యేకంగా ఆలంకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రత్యేక భజన కార్యక్రమాలు నిర్వహించారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి

బల్లికురవ, మార్చి 14: సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ముందస్తు జాగ్రత్తగా సంతమాగులూరు సర్కిల్ సీఐ నరసింహారావు, బల్లికురవ ఎస్ఐ నాగ శివారెడ్డి ఆధ్వర్యంలో గురువారం బీఎస్ఎఫ్ దళంతో పోలీసు కవాతు చేపట్టారు. మండలంలో సమస్యాత్మక గ్రామాలైన వేమవరం, ఉప్పుమాగులూరు, బల్లికురవ, వైదన గ్రామాలలో ఎలాంటి ఘర్షణలు జరగకుండా ఉండేందుకు పోలీసుశాఖ ప్రజలకు అవగాహన కలిగించేందుకు వీధుల వెంట కవాతు నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ నరసింహారావు మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలు సహకరించాలన్నారు. ఎవరైన చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

17న జరిగే సభకు భారీగా తరలిరావాలి

బల్లికురవ, మార్చి 14: టీడీపీ, జనసేన, బీజేపీలు సంయుక్తంగా ఈనెల 17న బొప్పుడి వద్ద నిర్వహిస్తున్న బహిరంగ సభకు పెద్ద ఎత్తున టీడీపీ కార్యకర్తలు తరలి రావాలని అద్దంకి నియోజకవర్గ యువ నాయకుడు గొట్టిపాటి కమల్‌కిశోర్ (బాబి) కోరారు. గురువారం వీర్లకొండ వద్ద గల బల్లికురవ మండల టీడీపీ ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా బాబి మాట్లాడుతూ అన్నిగ్రామాల నుంచి కార్యకర్తలు బహిరంగ సభకు వచ్చేలా వారిని కదిలించాలన్నారు. గ్రామాలలో టీడీపీకి రోజురోజుకు ప్రజలలో ఆదరణ పెరుగుతుందని చెప్పారు. అలాగే, దగ్గర గ్రామాల నుంచి ట్రాక్టర్లు ఏర్పాటు చేసుకోవాలని అయన సూచించారు. అనంతరం గ్రామాల వారీగా సమీక్షించారు. సమావేశంలో మండల నేతలు కొండేటి ఇజ్రాయల్, మలినేని గోవిందరావు, గొట్టిపాటి లక్ష్మయ్య, దూళిపాళ్ల హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

పంగులూరు: బొప్పూడిలో ఈనెల 17న జరిగే బహిరంగ సభకు మండలం నుండి పార్టీ శ్రేణులు వేల సంఖ్యలో హాజరయ్యేలా నేతలు సమిష్టి కృషి చేయాలని టీడీపీ మండల నాయకులు నిర్ణయించారు. మండలంలోని ముప్పవరం గ్రామంలో గల టీడీపీ కార్యాలయంలో గురువారం సాయంత్రం జన సమీకరణపై సమావేశం నిర్వహించారు. శుక్రవారం ఉదయం ముప్పవరం కార్యాలయంలో కొరిశపాడు, పంగులూరు మండలాలకు సంబంధించిన నేతలతో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సభ ఏర్పాట్లు, జన సమీకరణకు సంబందించి సమీక్ష చేస్తారని టీడీపీ మండల అధ్యక్షుడు రావూరి రమేష్ తెలిపారు. సమావేశంలో కేవీ సుబ్బారావు, బాలిన రామసుబ్బారావు, కుక్కపల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, గుర్రం ఆదిశేఖర్, మస్తాన్‌వలి, తదితరులు పాల్గొన్నారు.

పశుపోషకులకు చేయూత

అద్దంకిటౌన్, మార్చి 14: పశుసంవర్థక శాఖ ద్వారా పాడి రైతులు, ఇతర పశు పోషకులకు కల్పించాల్సిన అన్ని వసతులు, సౌకర్యాలు ప్రభుత్వం నుంచి అందించడం జరుగుతుందని పశుసంవర్థకశాఖ రాష్ట్ర సంచాలకులు డాక్టర్ ఆర్. అమరేంద్ర కుమార్ అన్నారు. గురువారం అద్దంకి వచ్చిన ఆయన ముం దుగా గోపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మర్మతులు చేసిన పాత భవ నాన్ని రైతులతో ప్రారంభింపజేశారు. పశువైద్యశాల నూతన భవనం మధ్య లోనే నిలిచిపోవడం గురించి వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా గోపాలమిత్రల సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. డాక్టర్ అమరేంద్ర కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్‌బీకే కేంద్రాలను ఏర్పాటుచేసి అవసరమైన సిబ్బందిని నియమించినట్టు చెప్పారు. కార్యక్రమంలో ఒంగోలు, బాపట్ల డీఏహెచ్‌వోలు డాక్టర్ బేబీరాణి, డాక్టర్ ఎం.హనుమంతరావు, డాక్టర్ ఏ.రమేష్‌బాబు, డాక్టర్ ఎం.మోహనరావు, డాక్టర్ అశోక్, డాక్టర్ వెంకట్రావు, డాక్టర్ సైదయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఈ పంట నమోదు తుదిజాబితా విడుదల

అద్దంకిటౌన్, మార్చి 14: రబీ సీజన్‌కు సంబంధించి మండలంలోని ఆయా గ్రామాలలో పంట సాగుచేసిన రైతుల తుది జాబితాను రైతుభరోసా కేంద్రాల్లో ప్రచురించినట్టు మండల వ్యవసాయ అధికారి కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. గురువారం శింగరకొండపాలెంలోని రైతు భరోసా కేంద్రం వద్ద ఈపంట నమోదు తుది జాబితాను ఆయన విడుదల చేశారు. ఈసందర్భంగా మాట్లాడు తూ మండలంలో 2,980 మంది రైతులకు 7,895 ఎకరాల్లో ఈ పంట నమోదు చేసినట్టు చెప్పారు.కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌గా చక్రవర్తి బాధ్యతల స్వీకరణ


వెంకటేష్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న చక్రవర్తి

చీరాల, మార్చి 14: చీరాల మున్సిపల్ నూతన కమిషనర్‌గా కె.చక్రవర్తి గురువారం బాధ్యతలు స్వీకరించారు. వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కరణం వెంకటేష్‌ను మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చక్రవర్తి విశాఖ గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి బదిలీపై ఇక్కడడికి వచ్చారు. ఎన్నికల నియమావళి నేపథ్యంలో ఇక్కడ పని చేస్తున్న విజయసారధి పాలకొల్లుకు బదిలీపై వెళ్లారు. ఇప్పటివరకు డీఈ ఐసయ్య ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు నిర్వహించారు. నూతంగా బాధ్యతలను స్వీకరించిన చక్రవర్తికి కార్యాలయ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

ప్రాంగణ ఎంపికల్లో సెయింట్ ఆన్స్ విద్యార్థినుల ఎంపిక


ఎంపికైన విద్యార్థినులతో సెయింట్‌ఆన్స్ కళాశాల ప్రతినిధులు

చీరాల, మార్చి 14: సెయింట్ ఆన్స్ కళాశాలలో గోద్రెజ్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో పాలిటెక్నిక్ 3వ సంవత్సరం చదువుతున్న ఐదుగురు విద్యార్థినులు ఎంపికైనట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. ఈసందర్భంగా గురువారం కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మొయిద వేణుగోపాలరావు, పాలిటెక్నిక్ డిప్లొమా విభాగ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కె.విజయభాస్కరరెడ్డి, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టంతో చదవాలి

బల్లికురవ, మార్చి 14: ఇష్టంతో పాటు కష్టపడి చదివి తల్లిదండ్రుల నమ్మకాన్ని విద్యార్థులు నిలబెట్టాలని చెన్నుపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవి సాగర్ అన్నారు. గురువారం పాఠశాల వార్షిక వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దూళిపాళ్ల శేషగిరి, కృష్ణయ్య, రాణి, శ్రీనివాసరావు, బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.